జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

విజయవాడ నగరంలో
రాఘవయ్య పార్క్ వద్ద గల
మన ఆఫీస్ లో
స్నేహా గ్రూప్ సభులకు
సమావేశాలు
నిర్వహించుకునేందుకు
40 మంది వరకు
అవకాశం కల్పించబడును.
వివరాలకు సంప్రదించండి
9000621111, 9440137451
76600 27670, 9908991763

సంపుటి 15 సంచిక 341 విశాఖపట్నం గురువారం 25 ఆగష్టు 2022 8 పేజీలు వెల : 5.00

# ప్రకాశం జిల్లా రైతులకు...
# మేలుచేసే ప్రాజెక్టు వెలిగొండ

## మహనీయులకు మరణం ఉండదు..

## వైఎస్సార్ బిడ్డగా మరింత మంచి చేస్తా: సీఎం జగన్



ప్రకాశం, ప్రజాపాలన ప్రతినిధి: ఉమ్మడి ప్రకాశం జిల్లాలో రైతులకు మేలు చేసే ప్రాజెక్టు వెలిగొండ అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అన్నారు. ప్రకాశం జిల్లా పర్యటనలో భాగంగా.. బూచేపల్లి సుబ్బారెడ్డి కల్యాణ మండపం వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి కాంస్య విగ్రహాలను ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రారంభించారు. ఈసందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ .వెలిగొండ మొదటి టన్నెల్ ఇప్పటికే పూర్తయ్యిందన్నారు. మొగిలిగుండ్ల చెరువును మినీ రిజర్వాయర్‌గా మారుస్తామన్నారు. పేదలు, రైతులు సంక్షేమం అంటే గుర్తుకొచ్చే పేరు మహానేత వైఎస్సార్ అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మహానేత వైఎస్సార్‌కే దక్కుతుందన్నారు. ఆరోగ్యశ్రీ పేరు చెప్పగానే గుర్తుకొచ్చే పేరు మహానేత వైఎస్సార్ అన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా వైఎస్ఆర్ పేదలకు చదువు అందించారన్నారు. మంచి చేస్తే మనిషికి మరణం ఉండదని, ప్రతీ గుండెలోనూ సజీవంగా నిలిచే ఉంటారనడానికి నిదర్శనం విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమమే అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం చీమకుర్తిలో మహానేత వైఎస్సార్, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి కాంస్య విగ్రహాల ఆవిష్కరణ అనంతరం.. బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. పేదల సంక్షేమం అంటే ముందుగా గుర్తొచ్చే పేరు వైఎస్సార్. రైతుల సంక్షేమం, ఉచిత విద్యుత్, ఫీజు రీయంబర్స్‌మెంట్, ఆరోగ్యం.. ఇలా ఎంతో మంచి చేశారాయన. ఆయన ఒక అడుగు వేస్తే.. వైఎస్సార్ బిడ్డగా తాను నాలుగు అడుగులు ముందుకు వేస్తానని సీఎం జగన్ మరోసారి వేదిక సాక్షిగా ప్రకటించారు. ఇచ్చినమాట ప్రకారం.. 95 శాతం మేనిఫెస్టో హామీలను ఇప్పటికే నెరవేర్చామని, దేవుడి దయ.. ప్రజల ఆశీస్సులతో మరింత మంచి చేస్తామని సీఎం జగన్ తెలిపారు. మహానేతతో పాటు ఆయనతో అడుగులు వేసిన నేత బూచేపల్లి సుబ్బారెడ్డి విగ్రహం కూడా ఆవిష్కరించడం సంతోషంగా ఉ ందన్న సీఎం జగన్.. వచ్చే ఏప్రిల్ 14న విజయవాడలో అంబేద్కర్ విగ్రహావిష్కరణ ఉంటుందని ప్రకటించారు. గాంధీ, అంబేద్కర్, పూలే, అల్లూరి, ప్రకాశం, మహానేత వైఎస్సార్.. ఇలా మహనీయులను కలకాలం ప్రజలు గుర్తుంచుకుంటారు. ఎందుకంటే వీళ్లకు భౌతికంగా మరణం ఉన్నా.. వీళ్లు చేసిన మంచికి, భావాలకు మరణం ఉండదు అనేది వాస్తవమని సీఎం జగన్ తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం.. చిన్నచిన్న పరిశ్రమలకు మేలు జరిగేలా నిర్ణయాలు అమలు చేయబోతున్నామని సీఎం జగన్ చీమకుర్తి సభా వేదికగా ప్రకటించారు. చిన్న గ్రానైట్ పరిశ్రమలకు కరెంట్ ఛార్జీల్లో రూ. 2 తగ్గింపు ఉంటుందన్న సీఎం జగన్ ప్రకటించారు. గ్రానైట్ పరిశ్రమకు కొత్త స్లాబ్ సిస్టమ్ తీసుకురాబోతున్నట్లు తెలిపారాయన. జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ కోరినట్లు.. ఒంగోలులో శిథిలావస్థలో ఉన్న కొత్త జిల్లా పరిషత్ కార్యాలయం కోసం రూ. 20 కోట్ల మంజూరు చేయడంతో పాటు తుళ్లూరు మండలంలోని శివరాంపురంలో ఉన్న మొగిలిగుండ్ల చెరువును మినీ రిజర్వాయర్ పేరును బూచేపల్లి సుబ్బారెడ్డి రిజర్వాయర్‌గా మారుస్తున్నట్లు ఆదేశాలు జారీ చేస్తున్నామని సీఎం జగన్ ప్రకటించారు.


# మెడికల్ కాలేజీలు,
# ఆరోగ్య పథకాలకు సహకరించండి..

## కేంద్రానికి మంత్రి విడదల రజని విజ్ఞప్తి



న్యూఢిల్లీ, ప్రజాపాలన ప్రతినిధి: వైద్యారోగ్య అంశాల్లో పురోగతి సాధిస్తున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజని తెలిపారు. గురువారం జరగనున్న డిజిటెక్ కాంక్లేవ్‌లో పాల్గొనడానికి ఆమె ఢిల్లీ వచ్చారు. వైద్య రంగంలో సంస్కరణల అమలు, ఆరోగ్య రికార్డులను డిజిటలైజ్ చేయడంలో యాక్షన్ ప్లాన్ తదితర అంశాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తరఫున సత్కారాన్ని అందుకోనున్నారు. ఢిల్లీ ఆంధ్రప్రదేశ్ భవన్ ప్రిన్సిపల్ రెసిడెంట్ కమిషనర్ ప్రవీణ్ ప్రకాష్‌తో కలిసి ఆమె బుధవారం కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయను కలిశారు. వైద్య రంగానికి సంబంధించిన అనేక అంశాలపై చర్చించారు. పెండింగ్ ఫైల్స్, నిధుల మంజూరు, మెడికల్ కాలేజీలకు అనుమతులకు సంబంధించి వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో చేపడుతున్న ఆరోగ్య పథకాలు, మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సంబంధించి కేంద్రం నుంచి అన్నిరకాలుగా సహాయ సహకరాలు అందిస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చారని చెప్పారు. వైద్య రంగంలో ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేపడుతున్న చర్యలను ఆయన ప్రశంసించారని రజని సంతోషం వ్యక్తం చేశారు. కాసేపటి కింద జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలోనూ ఆంధ్రప్రదేశ్‌లో చేపడుతున్న పథకాలు, పద్ధతుల అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ప్రధానమంత్రితో చర్చించామని మన్సుఖ్ మాండవీయ తెలిపారన్నారు. త్వరలోనే స్వయంగా ప్రధానమంత్రిని ఆంధ్రప్రదేశ్‌కు తీసుకువస్తామని కేంద్రమంత్రి హామీ ఇచ్చినట్టు ఆమె వెల్లడించారు. ఆరోగ్య రంగంలో పురోగతి సాధిస్తున్ రాష్ట్రానికి తప్పకుండా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని ఆయన భరోసా ఇచ్చారని చెప్పారు. పెండింగ్ ఫైల్స్ మీద కూడా చర్చ జరిగిందని రజని వివరించారు.

# వైసీపీ ప్రభుత్వానికి..
# కుప్పం అంటే కక్ష: చంద్రబాబు



చిత్తూరు: వైసీపీ ప్రభుత్వానికి కుప్పం అంటే కక్ష అని టీడీపీ అధినేత చంద్రబాబు దుయ్యబట్టారు. హంద్రీనీవా ద్వారా వీ.కోట వరకు నీరు తెస్తే.. కుప్పం వరకు నీరివ్వలేక పోయారని విమర్శించారు. కుప్పం నియోజకవర్గంలో చంద్రబాబు పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ హయాంలో చేసిన పనులు తప్ప ఈ ప్రభుత్వం ఏమీ చేయలేదని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కుప్పంలో చోటామోటా నాయకులు విర్రవీగుతున్నారని మండిపడ్డారు. "నేనొస్తే ఎక్కడికక్కడ మీ జెండాలు కడతారా?.. ఇకనైనా మీ చిల్లర చేష్టలు మానుకోండి. వైసీపీ దొంగలు జాగ్రత్త.. నేనొస్తే మీ తోకలు కట్ చేస్తా. పోలీసులు మీ పని మీరు చేసుకోండి. ఎవరిపై పడితే వారిపై తప్పుడు కేసులు పెడతారా?... ఎఫ్ఐఆర్ అంటే మీ జాగీరనుకున్నారా?" అని చంద్రబాబు ప్రశ్నించారు.

# 2022 సంవత్సరానికి అవార్డులు
# ప్రకటించిన కేంద్ర సాహిత్య అకాడమీ




న్యూఢిల్లీ, : కేంద్ర సాహిత్య అకాడమీ 2022వ సంవత్సరానికిగానూ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులను ప్రకటించింది. ఈ ఏడాది 22 మంది రచయితలకు అకాడమీ పురస్కారాలు ఇవ్వనుంది. సిరిసిల్లకు చెందిన సాహితీవేత్త పత్తిపాక మోహన్ బాల సాహిత్య పురస్కారానికి ఎంపికయ్యారు. బాలల తాత బాపూజీ గేయకథ రచనకుగానూ ఆయనను ఈ అవార్డు వరించింది. నేషనల్ బుక్ ట్రస్ట్ తెలుగు సహాయ సంపాదకులు, కవి, సాహితీ విమర్శకులు పత్తిపాక మోహన్ చేనేత కుటుంబంలో జన్మించారు. చిత్తూరు జిల్లాకు చెందిన పల్లిపట్టు నాగరాజు యువపురస్కారానికి ఎంపికయ్యారు. ఆయన రాసిన "యాలై పూడ్సింది" కవితా సంపుటికి ఈ గౌరవం దక్కింది. మొత్తం 23 భాషల్లో కేంద్ర సాహిత్య అకాడమీ యువ పురస్కారాలను ప్రకటించింది. భారతీయ సాహిత్యాన్ని అభివృద్ధి చేయడం లక్ష్యంగా కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారాలను 1954లో ప్రారంభించారు. రాజ్యాంగం గుర్తించిన భాషలతో పాటు తాను పరిగణనలోకి తీసుకున్న మరికొన్ని భాషలకు చెందిన సాహితీవేత్తలకు ప్రతిఏటా పురస్కారాలను అందజేస్తారు.



## నేడు కృష్ణా జిల్లాలో జగన్ పర్యటన

అమరావతి, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రేపు కృష్ణా జిల్లాలో పర్యటించనున్నారు. పెడనలో వైఎస్సార్ నేతన్న నేస్తం నాలుగో విడత పంపిణీ కార్యక్రమంలో సీఎం జగన్ పాల్గొననున్నారు. లబ్ధిదారుల ఖాతాల్లో నగదును జగన్ జమచేయనున్నారు. లబ్ధిదారులతో ఆయన ముఖాముఖిలో పాల్గొనున్నారు. అనంతరం గ్రామదర్శిని కార్యక్రమాన్ని జగన్ ప్రారంభించనున్నారు.

# విశ్వాస పరీక్షలో నెగ్గిన నితీశ్ సంకీర్ణ సర్కారు...



పాట్నా: బీహార్‌లో నితీశ్ సారధ్యంలోని సంకీర్ణ సర్కారు విశ్వాస పరీక్ష నెగ్గింది. మొత్తం 160 మంది ఎమ్మెల్యేలు సంకీర్ణ సర్కారుకు మద్దతిచ్చారు. విశ్వాస పరీక్ష వేళ బీహార్ అసెంబ్లీలో బీజేపీ విధానాలను ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ విమర్శించారు. బీజేపీ హిందూ-ముస్లింల అంశం తీసుకొస్తోందని, ఇది సరికాదని ఆయన అభిప్రాయపడ్డారు. 2024లో బీజేపీయేతర పార్టీలన్నింటినీ కలుపుకుని విజయం సాధిస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పార్టీలన్నీ కలిసివచ్చి మద్దతిచ్చినందుకు నితీశ్ ధన్యవాదాలు తెలిపారు. విశ్వాస పరీక్ష సమయంలో మాట్లాడిన బీహార్ ఉ ప ముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్ బీజేపీపై విరుచుకుపడ్డారు. బీజేపీ సీబీఐ, ఈడీ, ఐటీలను దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు. బీజేపీ నేతలు పిరికిపందలని అందుకే సీబీఐ, ఈడీ, ఐటీలను ఉసిగొల్పుతున్నారని ఆయన ఆరోపించారు. ఇక తనను బద్నాం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం యత్నాలు ముమ్మరం చేస్తుందని ఆయన చెప్పారు. బీహార్ అసెంబ్లీలో తమపై నితీశ్, తేజస్వీ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బీజేపీ సభ్యులు వాకౌట్ చేశారు. బీజేపీతో బంధాన్ని తెంచుకున్న నితీశ్ ఆగస్ట్ 10న ఆర్జేడీ, కాంగ్రెస్ తదితర పార్టీలతో కలిసి సంకీర్ణ సర్కారు ఏర్పాటు చేశారు. నితీశ్ సీఎంగా, తేజస్వీ ఉప ముఖ్యమంత్రిగా మొత్తం 31 మంది మంత్రులుగా ప్రమాణం చేశారు. ఆర్జేడీకి 16, జేడీయూకు 11 మంత్రిపదవులు దక్కాయి.



# జంపింగ్‌ల తలపోట్లు..!

గుంటూరు, ఆగస్టు 24, :ఎమ్మెల్యేలు గ్రాఫ్ పెంచుకోవాలి. జనాల్లో ఉండాలి. పనితీరు మెరుగుపర్చుకోకపోతే ఉపేక్షించేది లేదు అని ఆ మధ్య వైసీపీ ఎమ్మెల్యేలతో సూటిగా సుత్తిలేకుండా చెప్పేశారు సీఎం జగన్. వివిధ మార్గాల్లో సేకరించిన సమాచారం ఆధారంగా మొత్తం వైసీపీ ఎమ్మెల్యేల జాతకాలన్నీ అధినేత దగ్గర ఉన్నాయి. వాటి ఆధారంగానే హెచ్చరికలు చేశారు. ఏపీలో వైసీపీ అధికారంలోకి వచ్చి మూడేళ్లు దాటింది. వచ్చే ఎన్నికలకు ఇంకా రెండేళ్ల సమయం ఉంది. ఇన్నాళ్లూ సంక్షేమ కార్యక్రమాలపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టిన సీఎం జగన్.. రాబోయే ఎన్నికల్లో తిరిగి అధికారం చేపట్టే దిశగా రాజకీయంగా పావులు కదుపుతున్నారు. ఎమ్మెల్యేలు మారాలని చెప్పారు. అది వినని ఎమ్మెల్యేలనే మార్చే పనిలో పడ్డారు వైసీపీ అధినేత. ఇప్పుడున్న ఎమ్మెల్యేల పనితీరు ఎలా ఉంది? ప్రజల్లో వారికి లభిస్తున్న ఆదరణ..! ఇలా కొన్ని కొలమానాలను నిర్దేశించుకుని ప్రక్షాళన మొదలుపెట్టారు. దానికి తాడికొండ నుంచి శ్రీకారం చుట్టడంతో అధికారపార్టీలో అలజడి మొదలైంది. నెక్స్ట్ ఎవరు.. ఏ నియోజకవర్గం అనే ఉత్కంఠ పార్టీ వర్గాల్లో పెరుగుతోంది. తాడికొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవిని పక్కన పెట్టి.. అక్కడ ఎమ్మెల్సీ డొక్కా మాణిక్యవరప్రసాద్‌ను వైసీపీ అదనపు సమన్వయకర్తగా నియమించింది. ఆ నిర్ణయం వెలువడగానే ఎమ్మెల్యే శ్రీదేవితోపాటు ఆమె అనుచరులు భగ్గుమన్నారు. రోడ్డెక్కి చేయాల్సిన రచ్చంతా చేశారు. కానీ.. వైసీపీ అధిష్ఠానం ఎమ్మెల్యే శ్రీదేవి అండ్ కో చేపట్టిన ఆందోళనలను లైట్ తీసుకున్నట్టుగా సమాచారం. మూడేళ్లుగా తాడికొండలో జరిగిన పరిణామాలు.. శ్రీదేవి చుట్టూ ముసిరిన వివాదాలు పరిశీలించిన తర్వాత డొక్కాను తెరపైకి తీసుకొచ్చింది. ఇదే విధంగా రాష్ట్రంలోని కొన్ని నియోకజక వర్గాల్లో కఠిన నిర్ణయాలు ఉంటాయని సమాచారం. విశ్వసనీయ వర్గాల కథనం ప్రకారం.. వైసీపీ పెద్దల దగ్గర ప్రక్షాళన చేపట్టాల్సిన జాబితాలో 40 నియోజకవర్గాలు ఉన్నాయట. వాటిలో తొలి విడతగా 16 చోట్ల చర్యలు తీసుకుంటారని తెలుస్తోంది. నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేల వ్యవహారాలు.. ప్రజల్లో వారికి ఉన్న ఆదరణ.. వివాదాలు.. నెగ్గుతారా లేదా అనే అంశాల ఆధారంగా సిట్టింగ్ శాసనసభ్యులపై నిర్ణయాలు తీసుకుంటున్నారట. ఇప్పుడున్న పరిస్థితుల్లో సిట్టింగ్ ఎమ్మెల్యే నెగ్గలేరు అని భావిస్తే.. అక్కడ సమర్థులైన మరో వైసీపీ నేతకు పగ్గాలు అప్పగిస్తారని చెబుతున్నారు. తాడికొండలో డొక్కాను తెరపైకి తెచ్చిన విషయాన్ని ఉదహరిస్తున్నాయి పార్టీ వర్గాలు. ఎమ్మెల్యేలను రెండేళ్ల ముందే పక్కన పెట్టేలా చర్యలు ఉండటంతో ప్రాధాన్యం నెలకొంది. కొంత మంది ఎమ్మెల్యేలు పనితీరు బాగోక పోయినా.. వారికి ఫాలోయింగ్.. ఇతర సమీకరణాలు ముడి పడి ఉంటే ప్లేస్ మార్చొచ్చని చర్చ జరుగుతోంది. అయితే ఎన్నికలకు రెండేళ్లముందే రిపేర్లు చేపట్టడం వెనక పెద్ద వ్యూహమే ఉందట. ఎన్నికల సమయంలో సిట్టింగ్‌లను కాదని వేరొకరికి టికెట్స్ ఇస్తే రాజకీయంగా లేనిపోని చికాకులు.. గొడవలు వస్తాయి. అదే ముందే క్లారిటీ ఇచ్చేస్తే మంచిదనే లెక్కల్లో ఉన్నారట అధికారపార్టీ నేతలు. చివరి నిమిషంలో జంపింగ్‌ల తలపోట్లు లేకుండా ఉంటాయని భావిస్తున్నారట. ఎమ్మెల్యేలను ఇప్పుడే పక్కన పెట్టేస్తే అక్కడ ప్రజలకు స్పష్టత వస్తుంది.. పార్టీ బలోపేతానికి ప్రత్యేక ఫోకస్ పెట్టొచ్చనే చర్చ నడుస్తోందట. ఇంత వరకు బాగానే ఉన్నా.. వైసీపీ అధిష్ఠానం దగ్గరున్న జాబితాలోని 40 మంది ఎవరు అనేదే ఉత్కంఠ రేపుతోంది. అందులోనూ తొలి జాబితాలో 16 అని తెలియడంతో.. తాడికొండ తర్వాత ఎవరు ఏంటీ అనే ఆసక్తి పెరిగిపోతోంది. మొత్తానికి వైసీపీ ఎమ్మెల్యేలకు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చేందుకు అధిష్ఠానం కఠిన వైఖరే తీసుకున్నట్టు అర్థం అవుతోంది. దీంతో ఇన్నాళ్లూ సీఎం మాటలను లైట్ తీసుకున్నవాళ్లూ .. గ్రాఫ్ బోర్డర్‌లో ఉన్నవాళ్లూ సెట్ అవుతారని అనుకుంటున్నారు. మరి.. ఈ వైసీపీ జాబితాలో ఉన్నవాళ్లు ఎవరో కాలమే చెప్పాలి.

# పార్టీలో చేరికకు గ్రీన్ సిగ్నల్



నెల్లూరు, ఆగస్టు 24, జనసేన పార్టీని పవన్ కల్యాణ్ స్థాపించి దాదాపు ఎనిమిదేళ్లు కావస్తుంది. అయితే ఆ పార్టీలో చెప్పుకోదగ్గ నేతలు ఎవరూ లేరు. పవన్ కల్యాణ్ సోలోగానే పార్టీని ఇప్పటి వరకూ నడుపుకుంటూ వచ్చారు. తొలుత మాదాసు గంగాధరం, జేడీ లక్ష్మీనారాయణ వంటి నేతలు ఉండేవారు. తర్వాత నాదెండ్ల మనోహర్ పార్టీలో జాయిన్ అయ్యారు. అయితే కీలక నేతలందరూ పార్టీ నుంచి వెళ్లిపోయారు. జిల్లాలో చెప్పుకోదగ్గ నేతలు ఎవరూ ఆ పార్టీకి లేరు. ఆ పార్టీలో ఎవరూ చేరలేదు. వీరు చేర్చుకోలేదు కూడా. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత రెండు ఎన్నికలు జరిగాయి. 2014లో జనసేన పోటీ చేయలేదు. టీడీపీ, బీజేపీకి మద్దతుగా నిలించింది. 2019 ఎన్నికల్లో కమ్యునిస్టులు, బీఎస్పీలతో కలసి కూటమి ఏర్పాటు చేసుకుని ఎన్నికలకు వెళ్లింది. ఒక్క సీటు మాత్రమే వచ్చింది. ఆ సమయంలోనూ పార్టీలో పెద్దగా ఎవరూ చేరలేదు. అయితే ఈసారి జనసేనలో చేరికలు ఎక్కువగా ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. ప్రధానంగా అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీ నుంచి జనసేనలో చేరేందుకు నేతలు ముందుకు వస్తున్నారని చెబుతున్నారు. వివిధ నియోజకవర్గాల నుంచి నేతల నుంచి ప్రతిపాదనలను అందుతుండటంతో పవన్ కల్యాణ్ అప్రమత్తమయ్యారంటున్నారు. మరోవైపు ఉన్న నేతల్లో కొందరు కోవర్టులు ఉన్నారని పవన్ కల్యాణ్ అనుమానిస్తున్నారు. జనసేన పార్టీ పెట్టి ఇన్నేళ్లు అవుతున్నా ఆ పార్టీకి క్రమశిక్షణ సంఘం అంటూ ఏమీ లేదు. 2019 ఎన్నికల్లో గెలిచిన ఒక్క ఎమ్మెల్యే కూడా వైసీపీ పంచన చేరిపోయారు. అయినా ఆయనపై చర్య తీసుకోలేదు. తాజాగా నిన్న జరిగిన రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలో క్రమశిక్షణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని పవన్ కల్యాణ్ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు కారణం చేరికలకు ఓకే చెప్పడానికేనని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. చేరికలతో పార్టీలో కొంత ఊపు వస్తుందని జనసేన నేతలు నమ్ముతున్నారు. ఎన్నికల సమయంలో ఏ పార్టీకైనా చేరికలు అవసరం. కానీ ఇప్పటి వరకూ చేరికలు లేవు. ప్రతిపాదనలు భారీగానే వస్తుండటంతో క్రమశిక్షణ సంఘాన్ని నియమించుకుందామన్న కొందరి నేతల సూచనకు పవన్ కల్యాణ్ ఒకే చెప్పినట్లు తెలిసింది. అందుకే జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీలో క్రమశిక్షణ సంఘాన్ని తాజాగా నియమించారు. అసలు నేతలు ఎవరున్నారని ఆయన ఈ సంఘం పెట్టారన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినపడుతున్నాయి. ఇప్పటి వరకూ అయితే ఆ అవసరం లేదు. ముందు ముందు అవసరాన్ని గుర్తించి ఆయన క్రమశిక్షణ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారంటున్నారు. దీనికి ఆయనే ఛైర్మన్ గా ఉంటారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నేతలకు చేర్చుకుని నియోజకవర్గాల్లో బలపడాలన్న ప్రయత్నంలో పవన్ కల్యాణ్ ఉన్నారని సమాచారం. అందుకే ఆయన చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని, అందుకే క్రమశిక్షణ సంఘాన్ని ఏర్పాటు చేశారన్న టాక్ వినపడుతుంది.

# కృష్ణావర్శిటీలో ఈబుక్స్

విజయవాడ, ఆగస్టు 24, :రోజురోజుకు పెరుగుతున్న సాంకేతికతతో విద్య, అభ్యసన వ్యవస్థల్లో పెను మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా కోవిడ్ తర్వాత ప్రాథమిక స్థాయి నుంచి డిగ్రీ, పీజీ, పీహెచ్‌డీలకు వరకూ అంతా డిజిటల్ పాఠానికి అలవాటు పడ్డారు. అందుకు తగ్గట్లుగా విద్యార్థులు, పరిశోధకులు, అధ్యాపకులు అందరికీ ఉపయోగపడేలా కృష్ణా యూనివర్సిటీ అధికారులు ఈ?విజ్ఞాన భాండాగారాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. వర్సిటీ క్యాంపస్‌లో డాక్టర్ అబ్దుల్ కలామ్ పేరిట అత్యాధునిక సౌకర్యాలతో డిజిటల్ లైబ్రరీని గత విద్యా సంవత్సరంలో ప్రారంభించారు. తద్వారా డిగ్రీ, పీజీ పట్టాలతో బయటకు వెళ్లే విద్యార్థులు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకునేలా సాంకేతికతతో కూడిన విజ్ఞానాన్ని పెంచుకునేందుకు అవకాశం కలి?పంచారు. ఇంజినీరింగ్, ఫార్మసీ, వివిధ పోస్టు గ్రాడ్యుయేషన్ కోర్సులు అభ్యసించే సుమారు వెయ్యి మంది విద్యార్థులు సెంట్రల్ లైబ్రరీ సద్వినియోగం చేసుకుంటున్నారు. మారుతున్న ట్రెండ్‌కు అనుగుణంగా వర్సిటీ సెంట్రల్ లైబ్రరీలో సాంకేతికతను జోడించారు. చదువుతున్న కోర్సులకు రిఫరెన్స్‌గా సుమారు ఒక లక్షకు పైగా ఈ?బుక్స్ అందుబాటులో ఉంచారు. కంప్యూటర్ల ద్వారా విద్యార్థులు వీటిని వినియోగించుకునేలా తగిన ఏర్పాట్లు చేశారు. ఒకే సారి వందమంది విద్యార్థులు లైబ్రరీలో కూర్చొని పుస్తకాలు చదువుకునేలా సీటింగ్ సమకూర్చారు. అంతేకాక ఇక్కడ లభ్యమయ్యే ఈ?బుక్స్ విద్యార్థులు తమ మొబైల్ లేదా వ్యక్తిగత కంప్యూటర్ ద్వారా ఎక్కడి నుంచైనా ఓపెన్ చేసుకుని చదువుకునే వెసులుబాటును కల్పించారు. విద్యార్థి ఐడీ నంబర్‌తో పాటు లైబ్రేరియన్ ఇచ్చే పాస్‌వర్డ్‌తో ఈ?బుక్స్ ఓపెన్ అయ్యే విధంగా సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులో ఉంచారు. అలాగే లైబ్రరీలో ఉచిత వైఫై అందుబాటులో ఉండటం విద్యార్థులకు మేలు చేకూరుస్తోంది. జాతీయ, అంతర్జాతీయ సెమినార్‌లకు కృష్ణా యూనివర్సిటీ వేదికగా నిలుస్తుండటంతో పరిశోధన విద్యార్థుల సంఖ్య క్రమేపీ పెరుగుతోంది. వీరికి సౌకర్యవంతంగా ఉండేలా సెంట్రల్ లైబ్రరీలో 20 వేలుకు పైగా ఈ?జర్నల్స్ అందుబాటులో ఉంచారు. స్కాలర్స్‌తో పాటు బోధన చేసే అధ్యాపకులు కూడా వీటిని సద్వినియోగం చేసుకుంటున్నారు.

## ఆ గూండాలపై చర్యలు తీసుకోవాలి: అచ్చెన్నాయుడు



అమరావతి: రామకుప్పం మండలం కొల్లుపల్లిలో టీడీపీ కార్యకర్తలపై వైసీపీ గూండాల దాడిని ఆ పార్టీ సీనియర్ నేత అచ్చెన్నాయుడు ఖండించారు. ఘటనకు సీఎం జగన్, జిల్లా మంత్రి పెద్దిరెడ్డి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. అరాచక రాజకీయాలను జగన్‌రెడ్డి కట్టిపెట్టాలన్నారు. రేపు అనే రోజు ఉంటుందని దృష్టిలోపెట్టుకొని జగన్ వ్యవహరించాలని పేర్కొన్నారు. టీడీపీ కార్యకర్తలపై రాళ్లదాడి చేసిన వైసీపీ గూండాలపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## లైఫ్‌స్టైల్ స్టోర్లో శరదృతువు/శీతాకాలపు ,కలెక్షన్స్




విజయవాడ, ఆగస్ట్ 23: లేటెస్ట్ ట్రెండ్‌ల కోసం భారతదేశంలోని ప్రముఖ ఫ్యాషన్ గమ్యస్థానమైన లైఫ్‌స్టైల్, దాని శరదృతువు/శీతాకాలపు కలెక్షన్‌ను లాంచ్ చేసింది, ఇది అధిక ఫ్యాషన్ మరియు గొప్ప ధరల సమ్మేళనం. ఈ సీజన్‌లో తప్పనిసరిగా ఉండాల్సిన వాటితో తమ స్టైల్ మరియు ఫ్యాషన్ ఎంపికలను ఎలివేట్ చేయడానికి ఎదురుచూస్తున్న ఫ్యాషన్ ఔత్సాహికులందరినీ కొత్త శ్రేణి ఖచ్చితంగా ఆశ్చర్యపరుస్తుంది. సేకరణలో ఫ్యాషన్-ఫార్వర్డ్ మరియు సమకాలీన ముక్కలు ఉన్నాయి, ఇవి స్టైల్ అప్ చేయడానికి మిమ్మల్ని ప్రేరేపిస్తాయి. దాని కొత్త సేకరణను ప్రారంభించడంతో, లైఫ్‌స్టైల్ మీ ఫ్యాషన్ గేమ్‌ను చిక్ ఎసెన్షియల్‌లతో సమం చేయడానికి మీకు అధికారం ఇస్తుంది, ఇది రంగులు, ప్రింట్లు మరియు సిల్హౌట్‌ల యొక్క సరైన కలగలుపుతో సీజన్ యొక్క వైబ్‌ని ఖచ్చితంగా క్యాప్చర్ చేస్తుంది. ఏ సందర్భం అయినా, అది వర్కవుట్ అయినా లేదా పని చేసినా, లేదా సన్నిహితులతో కలిసి బ్రంచ్ పార్టీ అయినా, తల తిప్పేలా ఉండేలా ఫ్యాషన్ స్టేట్‌మెంట్ చేయండి. ఈ సేకరణలో భారతీయ డిజైనర్ స్పేస్ నుండి ప్రేరణ పొందిన పాస్టెల్స్ మరియు పెయింటర్లీ ఫ్లోరల్స్‌లో కొత్త శ్రేణి ట్రెండీ మరియు కాంటెంపరరీ ఎథ్నిక్ వేర్ ఉన్నాయి, ఈ సీజన్‌లో మీ ఉత్సవాలను మరింత మెరిపిస్తుంది.

## ఎమ్మెల్యే గ్రంధిని కలిసిన ఆర్టీసీ డిఎం



భీమవరం, ఆగస్టు 24 (ప్రజాపాలన ప్రతినిధి) : భీమవరం ఆర్టీసీ డిఎంగా బదిలీపై వచ్చిన వి.నరసింహమూర్తి బుధవారం సాయంత్రం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాసును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించే విధంగా ఆర్టీసీ పనిచేయాలని సూచించారు. విశాఖపట్నంలోని ద్వారక బస్టాండుకు ఏటీఎంగా పనిచేసిన నరసింహమూర్తి బదిలీపై భీమవరం ఆర్టీసీ డిఎంగా వచ్చి బాధ్యతలు స్వీకరించారు.

## వినాయక చవితి సందర్భంగా బొమ్మలు పెట్టే వాళ్ళు పోలీస్ స్టేషన్ నుండి అనుమతి తప్పనిసరి తీసుకోవాలి



రాజుపాలెం ప్రజాపాలన ప్రతినిధి: వినాయక చవితి సందర్భంగా రాజుపాలెం మండల ప్రజలకు మహమ్మద్ షఫీ సూచనలు తెలియజేశారు , విగ్రహ ప్రతిష్ట మండపాలు పందిళ్ళ ఏర్పాటు చేసుకోవడానికి పోలీస్ స్టేషన్ నుండి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. భద్రత కొరకు రాత్రి సమయాల్లో మండపాల వద్ద విధిగా ఆర్గనైజింగ్ కమిటీ వారి ప్రతినిధులు కాపలా ఉండవలెను. ఎవరికి వారు తగు భద్రతా ఏర్పాట్లు చేసుకొనవలెను. ఊరేగింపు సమయంలో ఇతర కులాలు, మతాలకు వ్యతిరేకంగా నినాదాలు చేయరాదు. ఆ విగ్రహ నిమజ్జన ఊరేగింపు సమయంలో గులాములు/రంగులు చల్లడం, లౌడ్ స్పీకర్లు ఉపయోగించడం, మందుగుండు సామాగ్రిని పేల్చడం చేయరాదు. ఊరేగింపు సమయంలో పోలీస్ వారి అనుమతి లేకుండా వేషధారణలు, ఎక్కువ శబ్ధము వచ్చే వాయిద్యాలు అనగా డి. జే. మొదలుగునవి అనుమతించరాదు. పందిళ్ళ వద్ద మరియు ఊరేగింపు సమయాలలో అనుచిత ప్రదర్శనలు, అసభ్య నాట్య ప్రదర్శనలు జరుగకుండా మరియు మద్యం లేదా మత్తు పదార్థాలను సేవించిన వారు లేకుండా ఉండే విధంగా ఉత్సవ నిర్వాహకులు బాధ్యత వహించాలి. పండుగ రోజు నుండి నిమర్జనం వరకు జరిగే పూజలు, వేడుకల సందర్భాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా ప్రజలందరూ వినాయక చవితి పండుగను జరుపుకోవాలని ఉద్దేశంతో ముందస్తు చర్యలలో భాగంగా పై నియమ నిబంధనలు సూచించామని వాటిని వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేసే నిర్వాహకులు లేదా కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని ఏదైనా అవాంఛనీయ సంఘటనలో తలెత్తితే పూర్తి బాధ్యత నిర్వాహకులు లేదా కమిటీ సభ్యుల పైన ఉంటుందని, కావున వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన నిర్వాహకులే తగిన భద్రతా ఏర్పాట్లు చూసుకోవాలని ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగే అవకాశం ఉంటే ముందుగానే తెలియ చేయాలనీ మండల %ూ×% గారు మహమ్మద్ షఫీ గారు సూచనలు తెలియజేశారు.

## 26న టౌన్ హాల్లో మెగా జాబ్ మేళా..

**అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని యువతను కోరిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి**



పల్నాడు జిల్లా. నరసరావుపేట. ఆగస్టు 24 (ప్రజాపాలన ప్రతినిధి): పల్నాడు జిల్లా లో నిరుద్యోగ యువతకు కు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి కార్యాలయం నందు స్కిల్ డెవలప్మెంట్ (స్కిల్ ఏ పి), సంకల్ప ఉద్యోగ మేళా కు సంభందించిన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. పల్నాడు జిల్లా జాబ్ ఫెయిర్ పేరుతో నరసరావు పేట పట్టణం లోని భువన చంద్ర టౌన్ హాల్ నందు ఈ నెల 26న ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమం ఉదయం 9 గంటల నుంచి నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారికి నెలకు రూ.10 వేల నుంచి రూ.25 వేల వరకు పొంద వచ్చునని తెలిపారు. జిల్లా లోని నిరుద్యోగ యువతీ, యువకులు, ప్రజలు ఉద్యోగ అవకాశాలను ఉపయోగించుకావాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గారు పిలుపునిచ్చారు. ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రాష్ట్ర నలుమూలాల నుంచి సుమారు 17 కంపెనీలు పల్నాడు జిల్లాకు తరలి వస్తున్నట్లు జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి బాజీ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు.

## ఇది నిరంకుశ పాసవిక ప్రభుత్వం

**నారా లోకేష్ అక్రమ అరెస్టును ఖండించిన టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు జె.యస్.నగేష్**



గోకవరం ఆగస్టు 24 ప్రజా పాలన ప్రతినిధి : శ్రీకాకుళం జిల్లా పర్యటనకు వెళ్లిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ నారా లోకేష్ అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నట్లు టిడిపి రాష్ట్ర బిసి సెల్ ఉపాధ్యక్షులు జె.యస్.నగేష్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రస్తుత ప్రభుత్వ విధానం చూస్తుంటే, నిజంగా ప్రజాస్వామ్యం దేశంలో ఈ రాష్ట్రం ఉందా.? అనే అనుమానం ప్రజల్లో కనిపిస్తోందన్నారు. ప్రధాన ప్రతిపక్ష పార్టీకి చెందిన ఒక జాతీయ నాయకుడిని ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా, అరెస్టు చేయటం ఒక దురుద్దేశంతో కూడిన చర్యగా కనిపిస్తోందని, వైసీపీ ప్రభుత్వ దాష్టికానికి ఇది ఒక నిదర్శనమని నగేష్ అన్నారు. పార్టీ కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాన్ని తెలుసుకునేందుకు, బాధితులను పరామర్శించేందుకు వెళుతున్న, నారా లోకేష్ ని అరెస్టు చేయటం దుర్మార్గపు చర్య అని.. ఇదే విధానాన్ని గతంలో టిడిపి అధికారంలో ఉండగా కొనసాగించి ఉంటే వందల రోజులపాటు జగన్ రెడ్డి పాదయాత్ర చేసేవాడా..? అని నగేష్ ప్రస్నించారు. రోజులన్నీ ఒకేలా ఉండవు, తప్పనిసరిగా ప్రజలు తగు రీతిలో వైసీపీకి బుద్ధి చెప్పే రోజులు అతి తొందరలోనే ఉన్నాయని నగేష్ అన్నారు.

## పవిత్ర పుణ్యక్షేత్రం గ్రామాభివృద్దే నాజీవిత లక్ష్యం: సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి



పెనుగంచిప్రోలు ఆగస్ట్ 24ప్రజా పాలనప్రతినిధి:పవిత్ర పుణ్యక్షేత్రమైన పెనుగంచిప్రోలు గ్రామాన్ని అన్ని విధా ల, అభివృద్ధి చేయడమే తన ముందున్న ఏకైక కర్తవ్య మని సర్పంచి వేల్పుల పద్మకుమారి తెలిపారుమీఇం టి వద్దకేమీ సర్పంచ్ కార్యక్రమంలో భాగంగా నాలు గవ రోజు ఆరో వార్డులో ఇంటి ఇంటికి పర్యటించారు. ఆయా ప్రాంతాల్లో ప్రజల సమస్యలు, అవసరమైన మౌలిక సదుపాయాలను గురించి నేరుగా ప్రజలతో చర్చించారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చేపట్టిన పథ కాలు ఇతర సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్న తీరుతెనులను ఆమె పర్యవేక్షించారు ప్రజల కోరుకు న్న డ్రైనేజీ సమస్యలను విద్యుత్ సమస్యలను వెంట నే పరిష్కరిస్తామని ఆమె ప్రజలకు హామీ ఇచ్చారు. ప్ర జలకు సుపరి పాలన అందుతున్నదా అని ప్రశ్నించా రుపరిపాలన పట్ల ప్రజల సంతోషాన్ని చేయడాన్ని ఆ మె ఆస్వాదించారు జగనన్నపరిపాలన,ఉదయభాను అన్న పరిపాలన పట్ల ప్రజలు అత్యంత విశ్వసనీయ తచడం ఆమెను సంతోషపరిచిందని చెప్పారు రాను న్న కొద్ది నెలల్లోనే పోలీస్ స్టేషన్ దిగోభాగాన ఉన్న తూర్పు బజారు ప్రజలకు స్వచ్ఛమైనమంచినీరు అం దిస్తానని ఆమె హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో గ్రా మ పంచాయితీ కార్యదర్శి గొర్రపాటి శ్యామ్ కుమార్ సచివాలయం 2 కార్యదర్శి డి ఆశాలత వెల్ఫేర్ అసి స్టెంట్ శివ జ్యోతి స్థానిక వాలంటీర్లు చైర్మన్ వేల్పుల ర వికుమార్ స్థానిక ఎంపీటీసీ సభ్యురాలు చాట్ల సుశీల ,స్థానిక వార్డు సభ్యులు ఇంటూరి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల జీవితాల్లో సంక్షేమ వెలుగులు :ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



చందర్లపాడు ఆగస్టు 24 ప్రజాపాలన ప్రతినిధి గడ ప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా గురు వారం చందర్లపాడు గ్రామంలోసచివాలయం-1 పరిధి లో శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహ న్ రావు ప్రతి ఇంటికీ తిరుగుతూ ప్రభుత్వం అందిం చిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జ గన్ మోహన్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు , ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వస తుల కల్పనకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుం టుందన్నారు ,సాగునీరు -డ్రైనేజీలు -సిమెంట్ రోడ్ల ఏర్పాట్లకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతు న్నామని తెలిపారు , ప్రజా సమస్యలను గుర్తించి పరి ష్కరించేందుకు గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమం నిర్వహిస్తున్నామని చెప్పారు , టిడిపి నాయకు లు ప్రభుత్వంపై ఎన్ని అసత్య ప్రచారాలు చేసినా ప్రజ ల ఆశీస్సులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికే ఉన్నాయని చెప్పారు , రాష్ట్రంలో ప్రశాంత పాలన సా గుతుంటే ప్రతిపక్షాలు -ఎల్లో మీడియా ఏదో ఒక విష యాన్ని భూతద్దంలో చూపుతూ ప్రభుత్వాన్ని అప్రతి ష్టపాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్య క్తం చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కస్తాల పున్నమ్మ , మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ వెలగపూడి వెంకటేశ్వరరావు , పార్టీ నాయకులు యార్లగడ్డ సత్య నారాయణ ప్రసాద్ , కందుల నాగేశ్వరరావు, జానకి రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించే వరకు మీతో నేను పోరాడుతా: గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట ఆగస్ట 24.(ప్రజా పాలన ప్రతినిధి): ఇండియన్ కరెన్సీ పై అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించే వరకు మీతో నేను పోరాడుతానని గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి అన్నారు. పల్నాడు జిల్లా గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి ని కలిసిన ఆంధ్ర ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు కాల్వ రవి శాలువతో సత్కరిం చారు. .అనంతరం ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. అంబేద్కర్ బొమ్మని ఇండియన్ కరెన్సీపై ముద్రించా లాని ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టి కి తీసుకువెళ్లాలని వచ్చే అసెంబ్లీ సమావేశాలలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చెయ్యాలని ఈ విషయాన్ని మీ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కాసు మహేష్ రెడ్డి ని రవి కోరారు. ఈ సందర్భంగా కాసు మహేష్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ బొమ్మను ఇండియన్ కరెన్సీ మీద ముద్రించాలని కోరడం చాలా గొప్ప విషయం అని మీరు చేస్తున్న ఈ పోరాటాన్ని నేను పూర్తి మద్దతుని తెలియజేస్తున్నాను అని అన్నారు. ఈ విషయాన్ని నేను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. భారత కరెన్సీ పై నవభా రత రాజ్యాంగ నిర్మాత ప్రపంచ మేధావి అణగారిన వర్గాల ఆశాజ్యో తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ అట్టడుగు స్థాయిలో ఎన్నో బాధలు అనుభవించి సామాజిక రుగ్మత నిర్మూలనకు కృషి చేసే విధంగా ఉన్నత చదువులు అంది పుచ్చుకొని ఎస్టి ఎస్సి బిసి మైనారి టీలకే కాక అగ్రవర్ణ పేదలకు మహిళలకు వృద్ధులకు విద్యార్థులకు కార్మిక కర్షక సంక్షేమానికి మరియు భారతదేశంలో ప్రతి పౌరుడికి ఉ పయోగపడే విధంగా రాజ్యాంగ రచనలో పౌర హక్కులు ఆదేశిక సూత్రాలను పొందుపరిచారని అన్నారు. భారతదేశానికి రాజ్యాంగం అందించడం ద్వారా స్వాతంత్ర్య దేశానికి సూత్రాలను పొందుపరిచారు భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించడం ద్వారా స్వాతంత్ర్య దేశానికి ఒక దశ దిశ నిర్దేశించి ప్రజాస్వామ్య విలువలను ప్రపంచానికి తెలియజేసిన భారత రాజ్యాంగ శిల్పి ప్రజాస్వామ్య పరిరక్షకుడు మహా మేధావి ప్రఖ్యాత న్యాయవా దిస్వాతంత్ర్య భారత మొదటి న్యాయశాఖ మంత్రి దళిత నాయకుడు తత్వవేత్త చరిత్రకారుడు రచయిత ఆర్థిక శాస్త్రవేత్త పండి తుడు సంపాదకుడు విప్లవకారుడు బౌద్ధ ధర్మ పునరుద్ధరణ కర్తగా విఖ్యాతుడైన బాబాసాహెబ్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ స్మృతికి నివాళిగా భావితరాలు ఆయనను గుర్తించుకునే విధంగా ఆయన గొప్పతనాన్ని చాటేలా ఆ మహనీయుని బొమ్మను భారత కరెన్సీపై ముద్రించటం ఎంతైనా చరిత్రక అవసరం అని అన్నారు .ఈ అవసరాన్ని గుర్తించి దేశంలో ఎంతోమంది మేధావుల మదిలో ఈ ఆలోచన ఎప్పటి నుంచో మేదులుతుంది రిజర్వ్ బ్యాంక్ నిర్మాణంలో ప్రముఖ పాత్ర వహించిన అంబేద్కర్ భారత వానికి చేసిన అమూల్య సేవలకు నాడు నాణేలపై అంబేద్కర్ బొమ్మను ముద్రించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ఆంధ్ర ఎమ్మార్పీఎస్ యువసేన రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల దేవదానం, బాబు,యేసుపాదం, కుందా రాజేష్,శీలం మహి కుమార్,చిలక రాంబాబు,గోపి తదితరులు పాల్గొన్నారు

## ఇంద్ర కుమార్ మెగ్వల్ హత్యను ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్



గోకవరం ఆగస్టు 24 ప్రజా పాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన గోకవరంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు శ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఈరోజు చేపట్టిన రాష్ట్ర విద్యా సంస్థల బంద్ ఎల్.కే.జి నుండి పీజీ వరకు ఉన్నటువంటి విద్యాసంస్థలు గోకవరంలో మంగళవారం నాడు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పెరవలి పండు మాదిగ, మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గెడ్డం అనిల్ ఆధ్వర్యంలో విద్యార్థుల రాష్ట్ర బంద్ నిర్వహించారు .రాజస్థాన్ లోని దళిత యువకుడు మూడవ తరగతి చదువుతున్న తొమ్మిది సంవత్సరముల బాలుడు ఇంద్ర కుమార్ మెగ్వల్ పై జరిగినటువంటి హత్యను ఖండిస్తూ విద్యాసంస్థలు బంద్ పాటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెరవలి పండు మాదిగ మాట్లాడుతూ స్వతంత్రం వచ్చే 75 సంవత్సరాలు అయినా ఈ కుల వ్యవస్థ అనే జబ్బు ఇంకా కొనసాగడం చాలా దౌర్భాగ్యం అని, అంటరానితనం నేరం అంటరానితనం వేదాలు శాస్త్రాలు చెబుతున్న అజ్ఞానంతో కూడిన ఈ రాజస్థాన్ రాష్ట్రంలో ఒక బాలుడు పై ఈ కుల గజ్జి నిమిత్తం ఒక దళిత విద్యార్థి హత్య జరగడం చాలా హింసకు దారి తీసిందని తెలిపారు. ఇకనైనా ఈ కులం వివక్షతను వదిలి రాజ్యాంగం చెబుతున్న నియమాలు పాటిస్తూ అందరికీ సమన్వయ న్యాయం చేయాలని అందరూ సమానం అనే భావంతో మెలగాలని ఈ విషయంపై ఎంతో నిరసన ఖండిస్తూ విద్యాసంస్థలకు బందు పాటించడం జరిగింది. కావున ప్రభుత్వ అధికారులు రాష్ట్ర ప్రతినిధులు ఇకనైనా ఈ దళితులపై ఇటువంటి కుల వివక్షత జరగకుండా తగినటువంటి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో గోకవరం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బాతు ఆనంద్ పెరవల్ శ్యాం, మరియు మోర్త దానియేలు (విద్యార్థి సంఘాల అధ్యక్షుడు), పెరవలి ప్రభాకర్, ఉ ల్లంపర్తి కిషోర్, మోర్త చిన్ని చింతాటి శ్రీను చింతపల్లి శ్రీను ఏనుగుల శ్రీను, అరసాల శ్రీను, కందుకూరి శివాజీ పెరవలి సురేష్, పెరవలి కుమార్ బాబు, వుల్లంపర్తి రవికుమార్ , ఆర్ కార్తికేయ, కోడి గోపి, బోద్దాన్ని రామారావు, చిగురుపల్లి రాజు, మరియు ఆర్ అండ్ ఆర్ కాలనీ నుండి, రామవరపు రాజేష్, సంద్ర సురేష్, గంగాధర్, ఆర్ రమేష్, పి రవి, పి నవీన్, టి శ్రీను, కే .కృష్ణ. భాను ప్రసాద్, మోరంపూడి ప్రేమ ఉబ్బుమార్, మరియు పాల్గొన్నారు

## కలెక్టర్ ఢిల్లీ రావు కు వినతి పత్రం అందజేసిన ఎమ్మెల్సీ లక్ష్మణరావు సిపిఎం జిల్లా కార్యదర్శి డివి కృష్ణ



విజయవాడ ఆగస్టు 24 ప్రజా పాలన ప్రతినిధి:నంది గామ పట్టణంలో అనేక రకాలైన సమస్యల మీద జి ల్లా కలెక్టర్ ఢిల్లీ రావునుకృష్ణా,గుంటూరు జిల్లాల ఎ మ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావు, సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కా ర్యదర్శి డివి కృష్ణ నేతృత్వంలోని జిల్లా ప్రతినిధి బృం దం గురువారం కలసి జిల్లాలో వివిధ ప్రజాసమ స్య లను విన్నవించింది.నందిగామ పట్టణంలో 18వ వా ర్డులో గత 19 సంవత్సరాల నుంచి నివాసం ఉంటు న్న ఇళ్లకుపట్టాలు ఇవ్వాలని, వార్డు నుండి మూడు కి లోమీటర్ల దూరంలో ఉన్న స్కూల్స్ కి రావాల్సివ స్తోం దని వార్డులో ప్రాథమిక స్కూల్ ఏర్పాటు చేయాలని, రాఘవపురం కొండసాగు చేసుకుంటున్న భూముల కు పట్టాలు ఇవ్వాలని, గంపలగూడెం - చీమలపాడు మధ్య 5ఏళ్ళక్రితం వరదలకు కొట్టుకుపోయిన వంతె నను నిర్మించాలని, విజయవాడ 22వ డివిజన్ లో 8 0 ఏళ్ళుగా నివసిస్తున్న పేద కుటుంబాల ఇళ్లకు క్లాసి ఫికేషన్ మార్పులు చేసి రిజిస్ట్రేషన్ పట్టాలు ఇవ్వా ల ని, ఏ కొండూరు మండలంలో కిడ్నీ హాస్పిటల్ ఏర్పా టు చేయాలని, శుద్ధిచేసిన కృష్ణానీటిని కుళాయిల ద్వారా ఇంటింటికీ అందించాలని, నూతనంగా ఏర్ప డిన గిరిజన తండా పంచాయితీలకు నిధులు మం జూరు చేయించాలని, జులై 11వతేదీన కలెక్టరుకి ప్రజ లు ఇచ్చిన వినతులలోని సమస్యలను త్వరితంగా పరిష్కరించాలని కోరారు. దీనిపై ఎన్టీఆర్ జిల్లా కలె క్ట ర్ ఢిల్లీ రావుసానుకూలంగా స్పందించి సమస్యల తీవ్ర త వివరాలను ప్రతినిధి బృందంతో చర్చించారు. వెనువెంటనే వివిధ శాఖాధికారుల పరిశీలనకు పంపి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారుప్రతినిధి బృందంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కటారపు గోపా ల్, గువ్వల సీతారామి రెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్య క్షులు యం. వెంకటరెడ్డి, గిరిజన సంఘం జిల్లా నాయ కులు ధరావతు రాముడు, గోపీనాయక్, నగర నాయ కులు బత్తుల చిన్నారావు తదితరులు ఉన్నారు

## రూ. 40 లక్షల నిధులతో డ్రైన్ల ప్రక్షాళన



భీమవరం, ఆగస్టు 24 (ప్రజాపాలన ప్రతినిధి) :వర్షాకాలంలో పంటచేలు ముంపుకు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టామని శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ అన్నారు. దీనిలో భాగంగా నియోజకవర్గ పరిధిలో డ్రైన్లను ప్రక్షాళన చేస్తున్నామని ఆయన తెలిపారు. సుమారు రూ.40 లక్షల నిధులతో చేపట్టిన దేవరకోడు డ్రైన్ ప్రక్షాళన పనులను బుధవారం గ్రంధి శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటచేలలో నీరు నిలిచినప్పుడు ఆనీటిని డ్రైన్ల ద్వారా త్వరితగతిన మెయిన్ డ్రైన్లలోకి మళ్ళించడానికి అవకాశం ఉండేవిధంగా ప్రతి డ్రైన్లను ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. దేవరకోడు డ్రైనుకు సంబంధించి కమతాలపల్లి నుండి తుందుర్రు, వెంప మీదుగా గొంతేరు డ్రైన్ వరకు సుమారు 10 కిలోమీటర్ల మేర ఈ డ్రైనును ప్రక్షాళన చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాండ్రేగుల నరసింహరావు, తాసిల్దార్ వై రవికుమార్, ఇన్చార్జ్ ఎంపీడీవో ఎస్ఎస్ రామచంద్రప్రభు, సర్పంచులు ఆరేటి వీరస్వామినాయుడు, కోళ్ల బాలకృష్ణ ,డ్రైన్ల శాఖ ఏఈ దుర్గారావు, కొట్టి కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.


### మనం గెలవాలంటే

"మన సంస్థలను మనమే నిర్మించుకోవాలి "

బహుజన రాజ్యాధికార స్థాపనకు ప్రజాపాలన పేపర్ ని నియోజకవర్గాల వారీగా కనీసం 10 పేపర్లు అంతకంటే ఎక్కువ పేపర్లు ఆయా నియోజకవర్గాల్లో వెళ్ళేటట్టుగా నాయకులు బాధ్యత తీసుకునేటట్టుగా చేయవలెను.

బాధ్యత తీసుకునే వారికి వారి ద్వారా వచ్చిన అడ్వర్టైజ్మెంట్స్ లో 60 శాతం వారికి ఇవ్వబడును.

ఈ దిగువన తెలిపిన నాయకులు బాధ్యత తీసుకుంటున్నారు..

మిగిలిన వారు కూడా బాధ్యత తీసుకోగలిగితే మన వాయిస్ వెళ్లి గెలవడానికి సహాయకారిగా ఉంటుంది.

**Sivabhagyarao Bahujan IRS-vrs**
Chairman
**Prajapalana**

Jai puley Jai bharath Jai Bahujan

ఈ దిగువ తెలిపిన వారికి ప్రజాపాలన పేపరు పంపబడును

| S.NO | NAME | DESIGNATION | PLACE | PAPERS | PHONE NO |
|---|---|---|---|---|---|
| 1 | DR. Guduru Seethamahalaxmi | CWC MEMBER, AP State Incharge PARS | Vizag | 50 | 8008840506 |
| 2 | Gunji Narasimharao | CWC MEMBER, PARS | Nellor | 50 | 9440077239 |
| 3 | Dr. P.Paramasivan | State Vice President, Tirupathi & Chittoor PARS | Tirupathi | 100 | 9440077239 |
| 4 | Nammi Apparao | PARS AP State Co-ordinator | Vijayawada | 25 | 9440137451 |
| 5 | A. Balaram | AP State Co-ordinator, PARS | Pileru | 100 | 9949035309 |
| 6 | K.Vara Prasad | AP State Secretary, Retd Teachers Vibhagamu, PARS | Bapatla | 100 | 9440320562 |
| 7 | S.Tirupal | AP State Secretry,NGO Vibhagamu Ananthapur & Hindupur PARS | Ananthapur | 10 | 9490194281 |
| 8 | Dasari Shyam Living Stone | Vice President, Retired Teachers Vibhagamu PARS | Bapatla | 10 | 9347379136 |
| 9 | Kagita Achyut Puley | AP State Secretary Eluru, Machilipatnam PARS | Eluru | 30 | 8464944717 |
| 10 | Repudi Doraka Vani | State Secretary,Humanrights Vibhagamu, Guntur &Narsaraopeta PARS | Guntur | 20 | 9502950427 |
| 11 | Jada Vijay Kumar | Parliament President, Retd Employees Vibhagamu, PARS | Ongole | 100 | 6303205448 |
| 12 | Mundlapati Pichiah | President,Badvel Assembly PARS | Badvel | 50 | 9703985927 |
| 13 | P.Prakasham | Branch Manager,Sneha MACS Ponnur | Ponnur | 100 | 8639287100 |
| 14 | Sudheer | Reporter | Narasaraopeta | 50 | 9533314949 |
| 15 | Ratna Raju | Reporter | Nandigama | 50 | 7207707727 |
| 16 | A.Punnarao | CEO, SNEHA MACS | Vizag | 100 | 9440524478 |
| 17 | Ch. Chiranjeevi | Sneha Club, Ex Governor | Vizag | 10 | 9701347015 |
| 18 | Katikala Ravi Kumar | AP State Co-ordinator, PARS | Guntur | 10 | 8247480974 |
| 19 | T.Anand | Accounts Assistant Officer, AP Genco | Nellor | 100 | 9182195639 |
| 20 | Kakani Prasada Rao | Assembly President, PARS | Penamalur | 10 | 8185822682 |
| 21 | Loda Apparao | Assembly President, PARS | Rajamundry Rural | 10 | 9494427747 |
| 22 | Stalin Babu | Assembly President, PARS | Prattipadu | 25 | 9100665157 |

Please contact this No:8886022523 Krishna veni , Appajee 9000621111
(Prajapalana Telugu Daily)

ప్రజాపాలన

సంపాదకీయం


గురువారం 25, ఆగష్టు 2022

## మానవ మృగాలకు స్వేచ్ఛనివ్వడం ఏం విచక్షణ?

'న్యాయస్థానం మీద ప్రజలు విశ్వాసం కోల్పోతే సమాజం చాలా ప్రమాదంలో పడుతుంది' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఇటీవల అన్న మాటలు ఎంతో విలువైనవి. ప్రజలకు న్యాయస్థానం మీద విశ్వాసం కలగాలంటే బిల్కిస్ బానో కేసులో నిందితులను తిరిగి జైలుకు పంపడం, బాధితులకు రక్షణ కల్పించడం అత్యవసరం. ఇలాంటి స్థితిలో ప్రజల హక్కులకు, మహిళల రక్షణకు ప్రజా చైతన్యమే అండ. గుజరాత్‌లో 2002లో బిల్కిస్ బానోపై సామూహిక అత్యాచారం జరిగింది. ఆమె కళ్ళెదుటే తన కుటుంబానికి చెందిన 14 మంది చంపివేయబడ్డారు. ఈ క్రూరులకు చట్టప్రకారం శిక్ష వేయించడం కోసం ఆరు సంవత్సరాలు అనేక బెదరింపులు, ఒత్తిళ్ళ మధ్య సుదీర్ఘ న్యాయ పోరాటం చేసింది బిల్కిస్ బానో. కింది కోర్టు నుండి సుప్రీంకోర్టు వరకు విచారణ జరిపి 11 మంది దోషులకు యావజ్జీవ శిక్ష విధించారు. ఇలాంటి దోషులను గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం విచక్షణాధికారాన్ని అడ్డుపెట్టుకొని విడుదల చేయడం విచక్షణ కోల్పోయిన వివక్షాపూరితమైన నిర్ణయం. 75 సంవత్సరాల సాతంత్ర్య దినోత్సవాల నాడే బిజెపి పాలిత గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం ఈ ద్రిగ్భ్రాంతికరమైన నిర్ణయాన్ని తీసుకుంది. ఢిల్లీ పెద్దలకు తెలియకుండా ఇంతటి తీవ్రమైన నిర్ణయాన్ని తీసుకోలేరన్నది జగమెరిగిన సత్యం. ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేస్తూ 'మహిళల్ని తక్కువగా చూసి, బాధించే మన ప్రవర్తననూ, సంస్కృతినీ, రోజువారీ జీవన విధానాన్నీ మార్చుకోలేమా?' అని గంభీరంగా ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలనుద్దేశించి ప్రశ్నించారు. ఆ మాటలు పూర్తిగా స్మృతిపథం నుంచి చెరగక ముందే...తన సొంత రాష్ట్రంలో అత్యాచారానికి పాల్పడిన క్రూర మృగాలను మానవ సమూహంలోకి స్వేచ్ఛగా పంపడం సిగ్గుచేటు. తీవ్రమైన సామూహిక అత్యాచారం, 14 హత్యల్లో దోషులైన వారిని విడుదల చేయడం కేవలం బాధితురాలికే కాదు. దేశ భవిష్యత్తుకు, మహిళల మనగడకు, చట్ట ఉనికికి సంబంధించిన సమస్య. 'నిందితులు బ్రాహ్మణ కులానికి చెందిన వారు కాబట్టి ఇలాంటి నేరం చేసివుండ'రని చెప్పడం కుల దురహంకారమే. ఈ వివాదంలోకి కోర్టులను లాగవద్దని న్యాయమూర్తులు వేడుకోవడం, శుద్ధులు చెప్పిన ఢిల్లీ పెద్దలు మౌనంగా వుండడం, అధికారం చాటున విడుదలైన నిందితులకు స్వీట్లు పంచి, వారి పాదాలకు స్థానిక విశ్వ హిందూ పరిషత్ వారు నమస్కరించి స్వాగతించడం ఒకవైపు జరుగుతుంటే, మరోవైపు బిల్కిస్ బానో భయంతో చేస్తున్న ఆక్రందనలు, విజ్ఞులైన మహిళలు, ప్రజాస్వామిక వాదులు వ్యక్తం చేస్తున్న ఆందోళనలు, బాధితురాలి పక్షాన నిలిచి నిందితులకు శిక్ష వేయించిన తీస్తా సెతల్వాద్, ఆర్.వి.సి కుమార్ అనే పోలీసు అధికారి ప్రస్తుతం జైల్లో వుండడం దేశ ప్రజాస్వామికవాదులందరినీ కలవర పెడుతున్నాయి. జర్మనీలో పురుడు పోసుకున్న నరహంతక ఫాసిజం మన దగ్గరకు వచ్చేసిందా? తరతరాల అనుభవాల సారం నుండి సభ్య సమాజం నేర్చుకున్న 'స్త్రీలను గౌరవించాలనే' విలువలను హరించి వేసి, మానవత్వానికి పాతరేసే మనుస్మృతిని అమలు చేసే కాలానికి మనల్ని ఈడ్చుకుపోతున్నారా? అని ప్రశ్నించాల్సిన తరుణం వచ్చింది. 1992లో బాబ్రీ మసీదు విధ్వంసం అనంతరం 2002లో అయోధ్యకు ఇంటికో ఇటుక అంటూ కరసేవకుల యాత్రకు విహెచ్‌పి, ఆర్ఎస్ఎస్, బజరంగ్‌దళ్ సంస్థలు పిలుపునిచ్చాయి. తిరుగు ప్రయాణంలో ఫిబ్రవరి 27న గుజరాత్ రాష్ట్రంలోని గోద్రా రైల్వే స్టేషన్ దగ్గర సబర్మతి ఎక్స్‌ప్రెస్ రైలు ఎస్-6 బోగీ కాలిపోయింది. ఇందులో 58 మంది సజీవ దహనమయ్యారు. ఈ బోగీ దగ్ధం కావడానికి కారకులు ఎవరో ఇప్పటికీ రుజువు కాలేదు. అయితే ఈ ఘోర సంఘటనను అవకాశంగా తీసుకొని గుజరాత్‌లో నరమేధం జరిగింది. వేలాది మంది మైనారిటీలు హత్య గావించబడ్డారు. లక్షల మంది నిరాశ్రయులయ్యారు. కోట్లాది సంపద బుగ్గిపాలయింది. అన్నిటికన్నా ఘోరంగా వేలాది మంది అమ్మాయిలు, మహిళలపైనా ఆటవికమైన అత్యాచారాలు జరిగాయి. అలాంటి నిర్భాగ్యుల్లో బిల్కిస్ బానో కేసు ఒకటి. మానవ రూపంలో వున్న క్రూరమృగాలు, వారికి అండగా నిలిచిన రాజ్య యంత్రాంగంతో తలపడడం అంత సులభం కాదు. వారికి శిక్షలు పడే వరకు బానో సాహసోపేతంగా పోరాడింది. ఆ శిక్షలకు విలువ లేకుండా చేయడానికి బిజెపి పాలన లోని కేంద్ర, గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వాలు బరితెగించాయి. యావజ్జీవ శిక్ష పడిన నిందితులు 14 సంవత్సరాల పాటు జైలు జీవితం గడిపిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం తనకున్న విచక్షణాధికారాన్ని ఉపయోగించి వారి శిక్ష తగ్గించి విడుదల చేయవచ్చు అనే '1992 మినహాయింపు విధానాన్ని' దారుణంగా దుర్వినియోగం చేసింది. మినహాయింపు పేరుతో నిందితులను అక్రమంగా విడుదల చేస్తున్నారని ఈ కేంద్ర ప్రభుత్వమే 2014లో సవరించిన చట్టాన్ని కూడా ధిక్కరించింది. మహిళలపై పాశవికంగా దాడులు, అత్యాచారాలు చేయడం, ఇలా విడుదల కావడాన్ని ఏదో ఒక సాధారణ సంఘటనగా చూడలేము. దీని వెనుక మతోన్మాద భావజాలం, దాన్ని అమలు చేసే భవిష్యత్ ప్రణాళిక వుంది. ఈ దోషుల విడుదలకు కొద్ది రోజుల ముందు 'మనుస్మృతి వల్లే మహిళలకు రక్షణ' అని ఢిల్లీ లోని మహిళా న్యాయమూర్తి ఒకరు చెప్పారు. - బానో కేసు లోని నిందితులు బ్రాహ్మణులు. వారు సహజంగా ఉన్నత శ్రేణి వారు, వారు సత్ప్రవర్తన కలిగిన వారు. అందుకే వారి విడుదలకు బిజెపి ప్రభుత్వం ఆమోదం తెలిపింది- అని గోద్రా బిజెపి ఎమ్మెల్యే సి.కె. రౌల్జీ ప్రకటించారు. ఈ రెండు ప్రకటనలు కూడా మనుస్మృతిని బలపరచి అమలు చేయడంలో భాగమే. "బ్రాహ్మణుడు కేవలం బ్రాహ్మణ కులంలో పుట్టిన కారణంగానే ధర్మ నిర్ణయం చేయగలడు" (మనుస్మృతి 8.20), "హీన జాతి పురుషుడు ఉన్నత స్త్రీని తనను వలచినదాననైనను మోహమున పొందునో వానికి 'లింగ చ్ఛేదము, వధయును' దండమునకు అర్హుడు, ఒకవేళ బ్రాహ్మణుడు దిగువ జాతి స్త్రీని మోహించినచో అది పుణ్యకార్యమగును" (మనుస్మృతి 8.366). ఈ ఉన్మాదం తలకెక్కిన వారు ఎలా ప్రవర్తిస్తారనడానికి గుజరాత్ పరిణామాలు దర్పణం పడుతున్నాయి. ఇటాలియన్ తత్వవేత్త అంబర్టో ఎకో ఫాసిజం లక్షణాలను వివరిస్తూ 'తమకు నచ్చని స్త్రీలను చిన్నచూపు చూసేలా ప్రచారం చేయడం, వారిని హింసించడం, లైంగికంగా వేధించడం కూడా' ఒక ముఖ్యమైన లక్షణమన్నారు. స్వాతంత్ర్య దినోత్సవాలకు వారం ముందు ఉత్తరప్రదేశ్ లోని ఆజంగఢ్ లోని మహరాజ్ గంజ్ గ్రామంలో పిల్లవాని పుట్టినరోజు జరుపుకుంటున్న ఆరుగురు దళిత క్రైస్తవ మహిళలు మత మార్పిళ్లకు పాల్పడుతున్నారని విశ్వహిందూ పరిషత్తుకు చెందిన స్థానిక నాయకుడు అశుతోష్ సింగ్ ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. కర్నాటకలో హిజాబ్ పేరుతో జరిగిన దౌర్జన్యాలు, ప్రతిష్టాత్మక కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో విద్యార్థినులపై జరిగిన భౌతిక దాడులు, సోషల్ మీడియాలో కనీస ఇంగితం లేకుండా మహిళలపై జరుగుతున్న మానసిక దాడులు చూస్తున్నాం. ఇవి ముస్లిం మహిళలకే పరిమితం కాదు. అన్నమయ్య కీర్తన వీడియో తీసిన గాయని శ్రావణ భార్గవిపై ఈ బుద్ధిహీనులు చేసిన మానసిక దాడి కారణంగా వీడియోను తొలగించి 'నేను బ్రాహ్మణ స్త్రీని' అని చెప్పుకోవలసి వచ్చింది. బానో కేసుపై స్పందించిన తెలంగాణకు చెందిన ఐఎఎస్ అధికారిణి స్మితా సభర్వాల్‌పై నేడు జరుగుతున్న ట్రోల్స్ సంగతి సరేసరి. ఇలా ఒకరిద్దరు కాదు. అనేక మంది మహిళలు ఈ ఉన్మాదుల దాడులకు గురవుతున్నారు.

# నేతిబీర వంటి నీతి శతకం...

రాబోయే సార్వత్రక ఎన్నికల్లో విజయం సాధించడానికి తన ఆయుధాలేమిటో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రకటించారు. అవినీతి, ఆశ్రిత పక్షపాతంపై పోరాటాన్ని ఉధృతం చేసేందుకు సమయం ఆసన్నమైందని స్పష్టం చేస్తూ అందుకు తనకు ప్రజల ఆశీర్వాదాలు కావాలని కోరారు. భారతీయ జనతా పార్టీ మినహా తప్ప మిగతా పార్టీలన్నీ అవినీతిమయమయి పోయాయనీ, ఆశ్రిత పక్షపాతం, వారసత్వ పాలనలో కూరుకుపోయాయని చిత్రించేందుకు ఆయన గత కొంతకాలంగా తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. మోదీ వ్యూహరచనకు అనుగుణంగా వివిధ బిజెపియేతర పార్టీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, సిబిఐ దాడులు ఎడతెరిపి లేకుండా సాగుతున్నాయి. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే అవినీతి వ్యతిరేక పోరులో నుంచి పుట్టిన ఆమ్ ఆద్మీ పార్టీకి చెందిన ప్రభుత్వం కూడా అవినీతికి అతీతం కాదని కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థలు నిరూపించే ప్రయత్నం చేయడం. నిన్నమొన్నటి వరకూ కేజ్రీవాల్‌కు ఎంత లేదన్నా స్వచ్ఛమైన, అవినీతి రహితమైన పాలన అందిస్తారన్న పేరుండేది. అయితే ఈడీ, సిబిఐ దాడులతో ఈ అభిప్రాయాన్ని మార్చేందుకు ప్రయత్నం జరుగుతోంది. ప్రజల మనసుల్లో ఈ అభిప్రాయం ఒకసారి మారిందంటే ఇక ఆప్ ప్రభుత్వ పతనం మొదలయినట్లేనని మోదీకి తెలుసు. యుపిఏ హయాంలో మన్మోహన్ సింగ్ సర్కార్ కూడా అవినీతి రహిత ప్రభుత్వం నడిపారనే పేరు సంపాదించారు. కానీ కుంభకోణాలు ఒక దాని తర్వాత మరొకటి వరుసగా బయల్పడేసరికి ప్రజల మనసుల్లో మార్పు ఏర్పడి దాని ప్రయోజనం నరేంద్రమోదీకి కలిగింది. ఆమ్ ఆద్మీ పార్టీ కూడా దాని వల్ల లాభం పొంది ఢిల్లీలో అధికారంలోకి వచ్చేందుకు వీలు కలిగింది. ఇప్పుడిదే ఆయుధాన్ని నరేంద్రమోదీ ఆమ్ ఆద్మీ పార్టీపైనా, దేశంలో ఇతర పార్టీలపైనా ప్రయోగిస్తున్నారనడంలో సందేహం లేదు. నిజానికి కాంగ్రెస్ కూడా 2019 ఎన్నికల్లో రాఫెల్ కుంభకోణాన్ని లేవనెత్తి నరేంద్ర మోదీ ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే ప్రయత్నం చేసింది కాని అది ఫలించలేదు. మోదీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేస్తున్న ప్రయత్నాలు ఇంతవరకూ ఎందుకు విఫలమవుతున్నాయో ప్రతిపక్షాలు శాస్త్రీయంగా అన్వేషించాల్సి ఉంది. దేశంలో అవినీతిపై నిర్ణాయక పోరు చేయాల్సిన అవసరం ఉన్నదని స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోదీ ప్రకటించడం ఎంతో ఆనందం కలిగించే విషయమే. అధికార వర్గాల అవినీతి నుంచి స్వేచ్ఛ పొందడం మానవ హక్కుగా ప్రముఖ తత్వవేత్త జాన్ లాక్ అభివర్ణించారు. మోదీ ఈ మానవ హక్కును ప్రజలకు ప్రసాదించగలరా? అవినీతి అనేది కేవలం ప్రతిపక్షాలకు సంబంధించిందా? బిజెపి పాలిత రాష్ట్రాలలో కాని, బిజెపి నేతల్లో కాని అవినీతి లేదా? 'కర్ణాటకలో ఒక్క ఫైలు కూడా లంచం ముట్టకుండా ముందుకు కదలదు' అని కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి నటరాజన్ ఆగస్టు 20న ఒక అవినీతి అధికారికి బెయిల్‌ను నిరాకరిస్తూ ప్రకటించారు. తమ మఠాలకు మంజూరైన




గ్రాంట్లు పొందడానికి కూడా 30 శాతం కమిషన్ చెల్లించాల్సి ఉంటుందని గత ఏప్రిల్‌లో లింగాయత్ మఠాధిపతి ఆరోపించారు. తమ పనులు కావాలంటే ముడుపులు చెల్లించక తప్పదని యూపీలో 74 శాతం మంది, మధ్యప్రదేశ్‌లో 55 శాతం మంది, గుజరాత్‌లో 48 శాతం మంది ప్రజలు ఒక సర్వేలో తెలిపారు. యూపీలో ప్రభుత్వోద్యోగుల బదిలీలో భారీ అవినీతి జరుగుతోందని ఉత్తరప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి బ్రజేష్ పాఠక్ లేఖ రాసిన తర్వాత దానిపై ఒక విచారణ కమిటీని నియమించడం ముఖ్యమంత్రి యోగీ ఆదిత్యనాథ్‌కు అనివార్యమయింది. ఉత్తరాఖండ్‌లో సబార్డినేట్ సర్వీస్ సెలెక్షన్ కమిషన్ పరీక్ష పేపర్లు లీక్ చేసినందుకు ఒక బిజెపి నేతను అరెస్టు చేశారు, దాదాపు అన్ని రాష్ట్రాల్లో ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం (క్రోనీ క్యాపిటలిజం) కొనసాగుతోంది. ఉదాహరణకు గుజరాత్‌లో అదానీ కంపెనీలతో సహా కొన్ని కంపెనీలు మాత్రమే గత కొద్ది సంవత్సరాల్లో వేల కోట్ల వేరకు ప్రభుత్వాల ద్వారా ప్రయోజనాలు పొందిన దాఖలాలున్నాయి. అతి తక్కువ ధరలకు ప్రభుత్వ భూములు, ఖనిజ వనరులను కట్టబెట్టిన సందర్భాలు ఉన్నాయి. అవినీతిలో తమిళనాడు, ఒడిషా తర్వాత గుజరాత్ మూడో స్థానంలో ఉన్నది. అక్కడ హోం, రెవిన్యూ శాఖల్లో అధిక అవినీతి ఉన్నదని ఏసీబీ నివేదికలు చెబుతున్నాయి. ప్రజలకు ప్రత్యక్ష నగదు బదిలీ పథకం ప్రారంభించిన తర్వాత రూ. 2లక్ష కోట్ల వేరకు అవినీతి జరగకుండా కాపాడగలిగామని మోదీ చెప్పుకున్నారు. నగదు నేరుగా బదిలీ అయితే సరిపోదు. స్థానిక రాజకీయ నాయకులు ప్రజల ఇళ్లకు వెళ్లి వసూళ్లు చేయడం లేదా, సర్పంచ్‌లు ముందుగానే డబ్బు తీసుకుని ప్రధానమంత్రి ఆవాస్ యోజన దరఖాస్తులను ఆమోదిస్తున్నారా, స్థానిక పోలీసులు డబ్బులు లేకుండా కేసులు పరిష్కరిస్తున్నారా తదితర విషయాలపై ఆయన యోచించాల్సి ఉన్నది. అవినీతి మూలాలు ఎన్నికల రాజకీయాల్లో ఉన్నాయన్న విషయం అందరికీ తెలుసు. నేతలు అధికారంలోకి వచ్చేందుకు ఎందుకంత ఆతురత ప్రదర్శిస్తున్నారు? అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో మాత్రమే కాదు, స్థానిక ఎన్నికల్లో కూడా భారీ ఎత్తున డబ్బు ఎందుకు ఖర్చు జరుగుతోంది? రాజకీయాలు వేల కోట్ల డబ్బులు గడించేందుకు సాధనమయ్యాయా? మరి మోదీ ఎన్నికల సంస్కరణలు, పోలీసు సంస్కరణలపై ఎందుకు దృష్టి సారించడం లేదు? 2017లో అప్పటి కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ బడ్జెట్ ప్రసంగం చేస్తూ ఎన్నికల నిధుల్లో పారదర్శకత తెచ్చేందుకే ఎన్నికల బాండ్లను ప్రవేశపెట్టామని అన్నారు. కాని ఎక్కడుంది పారదర్శకత? కేవలం స్టేట్ బ్యాంక్ ద్వారానే బాండ్లను కొనాలని నిబంధన ఎందుకు విధించారు? పార్టీలకు విరాళాలిచ్చేందుకు బాండ్లు ఎవరు కొంటున్నారు? విరాళాలకు డబ్బు ఎక్కడి నుంచి వచ్చింది? ఈ డబ్బుకు పార్టీలు ఎలాంటి లెక్కలు ఎందుకు చెప్పనక్కర్లేదు? విరాళాలిచ్చేందుకు గతంలో కార్పొరేట్ కంపెనీలకు విధించిన 7.5 శాతం పరిమితిని ఎందుకు ఎత్తివేశారు? విదేశీ కంపెనీలు కూడా విరాళాలిచ్చేందుకు వీలుగా ఎఫ్‌సిఆర్‌ఏ చట్టాన్ని ఎందుకు మార్చారు? ఈ ప్రశ్నలకు ఇంతవరకూ ఎవరూ సమాధానం ఇవ్వలేదు. ఈ దేశంలో 99 శాతం ఎన్నికల బాండ్లు కార్పొరేట్ కంపెనీల నుంచే వచ్చాయని, 95 శాతం విరాళాలు అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీకే వచ్చాయని తెలిస్తే మనకు సమాధానం లభించినట్లే. అవినీతిని చట్టబద్ధం చేసేందుకు. క్విడ్ ప్రో కో ను ప్రోత్సహించేందుకే ఎన్నికల బాండ్లను మోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్న ఆరోపణలకు ప్రధానమంత్రి ఏం సమాధానమిస్తారు? ఇవి ఆరోపణలు కావు. ఎన్నికల బాండ్లు మనీలాండరింగ్‌కు దారితీస్తాయని 2017లోనే రిజర్వుబ్యాంకు అభ్యంతరాలు తెలిపింది, అవినీతిపరులు, రాజకీయ నాయకులు కుమ్మక్కయ్యేందుకు ఎన్నికల బాండ్లు దోహదం చేస్తాయని, మన ఎన్నికలపై విదేశీ ప్రభావం పడుతుందని ఎన్నికల కమిషన్ ఆందోళన కూడా వ్యక్తం చేసింది. ఎన్నికల బాండ్లపై విచారణకు సంయుక్త పార్లమెంటరీ కమిటీని నియమించాలన్న ప్రతిపక్షాల డిమాండ్ ను ఎందుకు విస్మరించారు? బాండ్లను చట్ట ప్రకారం త్రైమాసికంగా జనవరి, ఏప్రిల్, జూలై, అక్టోబర్ తొలి పది రోజుల్లోనే విడుదల చేయాల్సి ఉంటే, 2018లో కర్ణాటక ఎన్నికలకు ముందు ఏప్రిల్, మే నెలల్లో, ఆరు రాష్ట్రాల ఎన్నికల ముందు నవంబర్‌లో బాండ్లకోసం ప్రత్యేక విండోలు తెరవాల్సిందిగా ఎస్‌బిఐపై కేంద్రం ఎందుకు ఒత్తిడి తెచ్చింది? రాజకీయ అవినీతిని మటుమాయం చేస్తామని 2014లో అధికారంలోకి రాగానే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఎన్నికల బాండ్లు రాజకీయ అవినీతిని తగ్గించాయా లేక వ్యవస్థీకృతం చేశాయా? 2018 ఏప్రిల్‌లో ఏడీఆర్, కామన్ కాజ్ అనే సంస్థ ఎన్నికల బాండ్లకు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అయితే అది ఇంతవరకూ విచారణకు రాకపోవడానికి కారణమేమిటో, కనీసం దాని విచారణపై స్టే విధించకపోవడానికి కారణమేమిటో తెలియదు. ఈ విచారణలో జాప్యం వల్లనే దాదాపు నాలుగేళ్లుగా ఒకే ఒక పార్టీ ఈ ఎన్నికల బాండ్ల ద్వారా ప్రయోజనం పొందడానికి వీలవుతోందని సుప్రీంకోర్టుకు తెలియదా? కోల్‌కతాలో ఒక కంపెనీ తమపై ఐటీ దాడులనుంచి తప్పించుకునేందుకు రూ. 40కోట్లను విరాళంగా ఇచ్చిందని, ఎన్నికల బాండ్లు ప్రజాస్వామ్యాన్ని హాస్యాస్పదం చేస్తున్నాయని సర్వోన్నత న్యాయస్థానం దృష్టికి సీనియర్ న్యాయవాది ప్రశాంత్ భూషణ్ తీసుకువచ్చారు. ట్రాన్స్‌పరెన్సీ ఇంటర్నేషనల్ తాజా డేటా ప్రకారం అవినీతి విషయంలో భారతదేశం 85వ స్థానంలో ఉన్నది. దేశంలో అధికారులు లంచాలు లేకుండా పనిచేయరని 50శాతం మందిబీ ఆరోగ్య, విద్యారంగంలో చేతులు తడపకుండా సేవలు ముట్టవని 32శాతం మందిబీ అధికారిక పత్రాలను పొందాలన్నా ముడుపులు ఇవ్వాల్సిందేనని 41శాతం మందిబీ పోలీసులకు ఆమ్యామ్యాలివ్వక తప్పడం లేదని 41శాతం మంది ఈ సంస్థ సర్వేలో తెలిపారు. ప్రజలకు సకాలంలో సేవలందించే బాధ్యతను నెరవేర్చేందుకు, వారి ఫిర్యాదులను పరిష్కరించేందుకు 2011లో పార్లమెంట్‌లో సిటిజన్ చార్టర్ బిల్లును ప్రవేశపెట్టారు. కాని దానికి కాలదోషం పట్టింది. అన్నాహజారే ఉద్యమం మూలంగా లోక్‌పాల్ చట్టాన్ని 2013లో ఆమోదిస్తే, మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగేళ్ల తర్వాత దాన్ని వ్యవస్థీకృతం చేశారు. మాజీ ప్రధానమంత్రులు, కేంద్ర మంత్రులు, మాజీ ఎంపీలు, కేంద్ర ప్రభుత్వ అధికారుల అవినీతిని విచారించాల్సిన ఈ వ్యవస్థ ఇంతవరకూ ఏ పెద్ద అవినీతి కేసునూ చేపట్టలేదు. చిన్నా చితక కేసుల్ని మాత్రమే ఈ సంస్థ విచారిస్తుంటే ఫిర్యాదులే రాని పరిస్థితి ఏర్పడింది. తనకు ఇక్కడ ఏ పనీ లేదని అలహాబాద్ హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దిలీప్ బి భోసలే తనను నియమించిన ఆరునెలలకే లోక్‌పాల్ సభ్యత్వానికి రాజీనామా చేశారు. లోక్‌పాల్‌లో నలుగురు న్యాయమూర్తుల పదవుల్లో ఇద్దరి పదవులు రెండేళ్లుగా ఖాళీలు ఉన్నా భర్తీ చేయడానికి ప్రభుత్వం ఆసక్తి ప్రదర్శించడం లేదు. లోక్‌పాల్ సెక్రటేరియట్‌లో కూడా కీలకమైన పోస్టులు ఖాళీగా ఉన్నాయి. చాలీ చాలని నిధులు కేటాయించడంతో అసలీ వ్యవస్థ ఉన్నదో లేదో తెలియని పరిస్థితి ఏర్పడింది. మరి దేశంలో అవినీతి పోరుపై నిర్ణాయక దశ ప్రారంభమైందని మోదీ ఆగస్టు 15న చేసిన ప్రకటన నిజాయితీ ఉన్నదా? లేక కేవలం రాజకీయాలే ఆయనకు ప్రధానమా?

# అమృతమెవరికి ?

అమృతోత్సవమే ఇది
మువ్వన్నెల ముచ్చటంతా
ముఖానికి పూసుకోవాల్సిన సందర్భమే
బులుపును జెండాలా ఎగరేసే సంబరమే
హనుమంతుడిలా గుండెలు చీల్చుకొని
దేశభక్తిని బహిరంగ పరుచుకునే వేడుకే
ఇది!

కానీ, కన్నీటి కేతనాలు ఎగురుతున్న చోట
ముసిముసిగా తిరంగా నవ్వగలదా?
చేసిన నేరానికో చేయని నేరానికో
పేదలు మగ్గుతున్న జైలు ప్రాంగణాల్లో
జెండాపిట్ట కళ్ళనుండి జీవకళ ఉట్టిపడుతుందా?

ప్రశ్నలై గొంతెత్తే మేధోపతంగుల్ని
పెడరెక్కలు విరిచికట్టిన చీకటి గదుల్లో
స్వేచ్ఛాకాశాలను కలగంటుందా?

పలుకుబడి గల రక్తపు చేతులెన్నో
చట్టంచెట్టు నుండి ఆఖరి హక్కుల పండును కూడా
గుంజుకుంటున్న చైతన్య జాతర ఇది..
ఆకలి బాబయ్యా అని చేయి చాస్తున్నవాడికి
ఊపిరి పీల్చుకునే హక్కును సైతం
వేరెవరో ప్రసాదిస్తున్న మంటిబుక్కడాల నేలిది..
సంపద పోగుల మీద ఎగిరే పతాకానికీ
దారిద్ర్యం ఒంటిమీద మొలిచిన బావుటాకీ
నింగి సైతం ఒకేలా వందనం చేయడంలేదు

రాజ్యాంగ పీఠిక మీద
పీఠమేసి కూర్చున్న ఐరావతం
మహాసంపన్న కుటుంబాల వ్యాపార
కల్పవృక్షాల కిందికి కామధేనువయి
కదిలిపోతుంది
చిన్న గొట్టంతో బస్తా పొట్టలోకి పొడిచి
కొన్ని కేజీల బియ్యం కాజేసినంత లాఘవంగా
బడ్జెట్ దేహం నుండే నేరుగా కొన్ని జలగలు
చెమట నెత్తురు పీల్చుకుంటాయి
వేయి చేతుల కులం పిడికిలిలోకి
తన్మయంగా ఓటు తరలిపోతుంది
పాకుడురాళ్ల మీద జారిపడ్డట్టు
చూపుడు వేలు మీద చుక్క పడుతుంది

ప్రతి ఇంటిపై వెలిగే జాతీయ పతాకం సాక్షిగా
ఈవేళయినా నిజం చెప్పండి
పంపకాల సారాంశంలో
అమృతమెవరికి దక్కింది?
హాలాహల మెవరికి మిగిలింది?

**- కంచరాన భుజంగరావు**

# మదర్ థెరిస్సా జయంతి ఉత్సవాలు నిర్వహించడం సంతోషదాయకం: నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా . నరసరావుపేట. ఆగస్టు 24 (ప్రజా పాలన ప్రతినిధి): ఈ నెల 26వ తేదీన సెయింట్ మదర్ థెరిస్సా జన్మదిన సంధర్భంగా నరసరావుపేటలోని సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ నిర్వాహకులు,సెయింట్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి,తెలుగు సేవా సమితి అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ మరియు విగ్రహ నిర్మాణ కమిటీ సభ్యులు మిట్టపల్లి రమేష్,గర్నెపూడి అలెగ్జాండర్ సుధాకర్, డా . సింగరాజు సాయి కృష్ణ, డా. నాగోతు ప్రకాశ రావు, రాయల శ్రీనివాసరావు, పాదర్తి ప్రసాద్, భాగవతుల లక్ష్మీనారాయణ(దుర్గా బాబు)ల ఆధ్వర్యంలో ఈనెల 24వ తేదీ నుండి 27వ తేదీ వరకు మదర్ థెరిస్సా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా నాలుగు రోజులపాటు నరసరావు పేట పట్టణంలో పలు సేవా కార్యక్రమాలు చేపడతామని తెలియజేశారు. ఈ రోజు ఈ కార్యక్రమానికి నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, నరసరావుపేట ఎమ్మెల్యే డా. గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ముఖ్య అతిథులుగా విచ్చేసి సెయింట్ మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం నరసరావుపేట ఎమ్మెల్యే డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అనే నినాదంతో యుగోస్లోవియా దేశం నుండి భారత దేశానికి వచ్చి మానవ సేవ ద్వారానే ప్రపంచ ఖ్యాతిని పొందిన సెయింట్ మదర్ థెరిస్సా జయంతి ఉత్సవాలు నరసరావుపేటలో నిర్వహిస్తున్న మదర్ థెరిస్సా విగ్రహ నిర్మాణ కమిటీకి అభినందనలు తెలుపుతున్నామని ఈ సంధర్భంగా విగ్రహ నిర్మాణ కమిటీ చేపట్టే సేవా కార్యక్రమాలు ఉచిత అన్నదానం,ఉచిత మెగా వైద్య శిబిరాలు,వయో వృద్దులకు చీరలు,దుప్పట్లు పంపిణి,ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు,రొట్టెలు పంపిణీ మరియు మదర్ థెరిస్సా జీవిత చరిత్రపై వ్యాసరచన,క్విజ్ పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తారని తెలిపారు. అనంతరం నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయులు మాట్లాడుతూ మదర్ థెరిస్సా జయంతి ఉత్సవాలను నరసరావుపేటలో ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం పెద్దచెరువులోని 9వ లైన్ లో గల సెయింట్ థెరిస్సా ఛారిటబుల్ ట్రస్ట్ వృద్దాశ్రమంలోని వయో వృద్దులకు మదర్ థెరిస్సా మల్టీస్పెషాలిటీ హాస్పటల్ ఛైర్మన్ డా.నాగోతు ప్రకాశరావు సతీమణి నాగోతు సబిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వృద్దాశ్రమంలోని వయో వృద్దులకు అనన్య హాస్పటల్స్ అధినేత డా.సింగరాజు సాయికృష్ణ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వయోవృద్దులకు ఉచిత వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా మందులను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బండి వెంకటేశ్వరెడ్డి, చిన్ని, కృష్ణ కాంత్, శివమణి తదితరులు పాల్గొన్నారు.

## ముక్కపాటి నరసింహారావుని వారి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



చందర్లపాడు ఆగస్టు 24 ప్రజాపాలన ప్రతినిధి: మం డల జడ్పిటిసి ముక్కపాటి నరసింహారావు కుమార్తె రెండు రోజుల క్రితం హఠాన్మరణం చెందడంతో శాసన మండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ వారి నివాసానికి చేరుకొని ఆయనను -వారి కుటుం బ సభ్యులను పరామర్శించి ,ఓదార్చారు. ఈ కార్యక్ర మంలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మనబడి నాడు- నేడు పనులను తనిఖీ చేసిన కలెక్టర్



పాలకొల్లు, ఆగస్టు 24 (ప్రజాపాలన ప్రతినిధి) :మనబడి నాడు-నేడు కార్యక్రమం పనులు సంతృప్తికర స్థాయిలో నిర్మాణాలు జరిపి విద్యాబోధనకు అందుబాటులోకి తేవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు..పాలకొల్లు మండలం లంకలకొడేరు జిల్లా పరిషత్ హైస్కూలు, దగ్గులూరు ఎంపి ఎలిమెంటరీ స్కూలులో నాడు - నేడు కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను, దగ్గులూరు గ్రామ సచివాలయంను బుధవారం జిల్లా కలెక్టరు ఆకస్మిక తనిఖీ చేశారు. మనబడి - నాడు-నేడు రెండవవిడత కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలలో మంజూరయిన పనుల వివరాలను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించి పనులను వేగవంతంగా పూర్తిచేసి విద్యా బోధనకు ఏఇబ్బందులు లేకుండా చెయ్యాలని ఆమె అన్నారు. పనులకు సంబంధించి ఇసుక, సిమెంటు తదితర సామగ్రి అందుబాటులో ఉంచాలని సూచించారు. పరిసరాలను, మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచాలని విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడవలసిన బాధ్యత ఉపాధ్యాయులదేనని కలెక్టరు స్పష్టం చేశారు. అనంతరం ఆమె తరగతి గదులకు వెళ్లి విద్యార్థిని విద్యార్థులతో కొంతసేపు గడిపి వారిని కొన్ని ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. చదువు వలన కలిగే ప్రయోజనాలను విద్యార్థులకు వివరించి ఉన్నత స్థాయిలో ఉన్నవారిని, దేశ నాయకులను స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణతో కూడిన జ్ఞానాన్ని సంపాదించుకుని రేపటితరాలకు ఆదర్శంగా నిలవాలని ఆమె సూచించారు. అనంతరం కలెక్టర్ దగ్గులూరు గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. సచివాలయం ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు సమన్వయంతో పనిచేస్తే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు. శాఖలవారీగా సచివాలయ ఉద్యోగులను వర్క్ ప్లాన్ అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లను పరిశీలించారు. జగనన్న ప్రభుత్వ సంక్షేమ క్యాలెండరు తదితర సమాచారం ప్రజలకు తెలిసేలా ఖచ్చితంగా సచివాలయ బయట ప్రదర్శించాలని ఆమె అధికారులను ఆదేశించారు. వార్డు సచివాలయాల సిబ్బంది చురుకుగా పనిచేయాలని అన్నారు. సచివాలయం బయట ప్రదర్శించిన సంక్షేమ పథకాలు, లబ్ధిదారుల జాబితాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు..ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్ .వెంకటరమణ, తహశీల్దారు జి.మమ్మీ, యంపిడివో యస్. వెంకటేశ్వరరావు, ఈవో పి.ఆర్.డి షరీఫ్ సచివాలయ సిబ్బంది.తదితరులు పాల్గొన్నారు.

## నేడు వైయస్ఆర్ నేతన్న నేస్తం పథకం పెడనలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

మచిలీపట్నం కలెక్టరేట్ : 24 ఆగస్టు ప్రజాపాలన :రాష్ట్ర వైయస్ఆర్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ నెల 25వ తేది పెడనలో నేతన్న నేస్తం లబ్దిందారులకు ఆర్థిక సాయం అందించనున్నారు. ముఖ్యమంత్రి ఉదయం 10.10 గంటలకు తాడేపల్లి నుండి హెలికాప్టర్ లో బయలుదేరిఉదయం 10.30 గంటలకు హూసెన్పాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్చేరుకుంటారు. మంత్రివర్యులు జోగి రమేష్, ప్రజాప్రతినిధులు ముఖ్యమంత్రికిస్వాగతం పలుకుతారు. ఉదయం 10.40 గంటలకు రోడ్డు మార్గాన బయలుదేరి పెడనతోటమూల వైయస్ఆర్ ప్రాంగణం చేరుకుంటారు. వివిధ సంక్షేమ పథకాల అమలుపైఏర్పాటు చేసిన స్టాల్ను సందర్శిస్తారు. వైయస్ఆర్ నేతన్న నేస్తం లబ్దిదారులతోఫోటో షూట్లో పాల్గొంటారు. ఉదయం 11 గంటలకు సభాకార్యక్రమాలు ప్రారంభమవుతాయి. జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా ముఖ్యమంత్రికి స్వాగతంపలుకుతారు. వైయస్ఆర్ నేతన్న నేస్తం వీడియో క్లిప్ ప్రదర్శిస్తారు. ఉదయం 11.20గంటల నుండి 11.35 వరకు నేతల ప్రసంగాలు, ఉ. 11.35 గంటల నుండి 11.50 వరకుముఖ్యమంత్రి లబ్దిదారులతో ముఖాముఖి, ఉదయం 11.50 నుండి ఉదయం 12.20 గంటలవరకు ముఖ్యమంత్రి సభలో ప్రసంగిస్తారు. వైయఆర్ నేతన్న నేస్తం లబ్దిదారులకుముఖ్యమంత్రి బటన్ నొక్కి ఆర్థికసాయం వారి ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. అనంతరంనేతన్న నేస్తం మెగా నమూనా చెక్ లబ్దిదారులకు పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 12.30గంటలకు జాయింట్ కలెక్టర్ వందన సమర్పణ గావిస్తారు. మధ్యాహ్నం 12.35 గంటలకుముఖ్యమంత్రి తాడేపల్లి బయలుదేరి వెళతారు.రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, యువజన సంక్షేమశాఖ మంత్రి మరియు జిల్లాఇన్చార్జి మంత్రి శ్రీమతి ఆర్.కె. రోజా ఈ నెల 25వ తేదీ ఉదయం 9.20 గంటలకువిజయవాడ విమానాశ్రయం నుండి రోడ్డుమార్గాన బయలుదేరి ఉదయం 10.30 గంటలకుపెడన చేరుకుంటారు. ఉదయం 11 గంటల నుండి ముఖ్యమంత్రితో కలసి వైయస్ఆర్నేతన్న నేస్తం కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 1 గంటలకు బయలుదేరివిజయవాడ వెళ్లతారు.రాష్ట్ర పరిశ్రమలు, ఐటి, చేనేత జౌళిశాఖ మంత్రి శ్రీ గుడివాడ అమర్ నాథ్ ఈ నెల 25వ తేది ముఖ్యమంత్రితో కలసి పెడన చేరుకుని నేతన్న నేస్తం ప్రారంభ కార్యక్రమంలోపాల్గొంటారు.

## మొట్టమొదటిసారి మోడల్ స్కూల్ విధానాన్ని తీసుకువచ్చి విద్యా విధానంలో కార్పొరేట్ స్థాయి మార్పులు తీసుకువచ్చాము: ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి




నరసరావుపేట. ఆగస్టు 24 (ప్రజా పాలన ప్రతినిధి): మోడల్ స్కూల్స్ కు ఇవాళ ఇంత డిమాండ్ వచ్చిందంటే దానికి కారణం వైఎస్ఆర్ అని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. విపర్ల రెడ్డి పాలెం మోడల్ స్కూల్ లో జరిగిన యూత్ పార్లమెంట్ కార్యక్రమానికి నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. పాఠశాల మైదానం అభివృద్ధికి భూమిపూజ నిర్వహించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన యూత్ పార్లమెంట్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నాడు నేడు ద్వారా పాఠశాలకు 60 లక్షలు కేటాయించామన్నారు. 15 లక్షలతో గ్రౌండ్ బాగు చేస్తామని హామీ ఇచ్చారు. లెవలింగ్ చేసి అద్భుతమైన గ్రౌండ్ ను పాఠశాలకు అందస్తామని అన్నారు. ఇవాళ విపర్ల రెడ్డి పాలెం మోడల్ స్కూల్ కు ఇంత డిమాండ్ ఉంది అంటే దానికి కారణం దివంగత నేత, ప్రియతమ నాయకుడు డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి దని అన్నారు. దేశంలో మొట్టమొదటి సారిగా మోడల్ స్కూల్స్ విధానాన్ని అమలులోకి తీసుకువచ్చి.. గ్రామీణ ప్రాంతాల్లో కార్పొరేట్ స్థాయి విద్యావిధానాలు పెంపొందేలా దోహద పడేందుకు అడుగులు ముందుకు వేశారని అన్నారు. పిల్లలకు శాసన, కార్యానిర్వాహక, న్యాయ వ్యవస్థల గురించి తెలిపే ఈ యూత్ పార్లమెంట్ లాంటి కార్యక్రమాలు అన్ని పాఠశాలల్లో జరగాలని కోరారు. ప్రాథమిక హక్కులు ఎలా వచ్చాయి. వాటి అమలు తీరు ఎలా ఉంటుంది.. మార్పులు, సవరలణు చట్ట సభలు ఎలా చేస్తాయి అనేది విద్యార్థిని, విద్యార్థులకు బాగా అర్ధమయ్యే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా కల్పించడం శుభ పరిణామం అన్నారు. పార్లమెంట్ సభ్యులు శ్రీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు మాట్లాడుతూ.. ఏపీ మోడల్ స్కూల్స్ కి ఉన్న డిమాండ్ నేడు ఏ పాఠశాలలకు లేదన్నారు. రాజశేఖర రెడ్డి ద్వారా వచ్చిన ఈ పాఠశాలలు.. ఆయన తనయుడు జగనన్న ద్వారా రూపురేఖలు మార్చుకున్నవి అని కితాబిచ్చారు. భారత రాజ్యంగం ప్రకారం న్యాయ, శాసన, కార్యనిర్వహక వ్యవస్థలతో పాటు మీడియా కూడా సరిగ్గా పనిచేస్తేనే ప్రాథమిక హక్కులు పూర్తి స్థాయిలో ప్రజలు సద్వినియోగం చేసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. న్యాయ, శాసన, కార్యనిర్వహక వ్యవస్థల్లో ఏవైనా తప్పులు జరిగితే వెలెత్తి ప్రశ్నించే హక్కు మీడియాతోపాటు ప్రజలకు కూడా ఉందన్నారు. యూత్ పార్లమెంట్ ద్వారా ప్రభుత్వ విధానాలు, వాటిలో ఎవైనా తప్పులు ఉంటే వాటిపై ప్రశ్నించే నైజం అలవరచుకోవాలన్నారు. ఈ రోజు సుప్రీం కోర్టు జస్టిస్ కూడా పార్లమెంట్ ల దే అంతిమ నిర్ణయం అని చెప్పిన విషయాన్ని విద్యార్థులకు వివరించారు. స్కూల్ మ్యాగ్జైన్ లలో డ్రాయింగ్స్, పెయింటిగ్స్ కాకుండా వార్తలు, వాటి విశ్లేషణలపై విద్యార్థులు దృష్టి సారించి వాటిపై పరిశోధనలు చేసి రాయాలన్నారు. విపర్లరెడ్డి పాలెం స్కూల్ నుంచి వచ్చి తమ యూనివర్శిటిల్లో ఎంతో మంది మంచి ర్యాంక్ లు సాధిస్తున్నారని.. భవిష్యత్తులో ఇంకా ఈ పాఠశాల నుంచి విద్యార్థులు తమ యూనివర్శిటికి వచ్చి ఫీజు రియంబర్స్ మెంట్ ద్వారా చదువుకుంటూ.. మంచి ర్యాంకులు సాధించాలని కోరారు. కార్యక్ర ంలో మోడల్ స్కూల్స్ సెక్రటరీ రవీంద్రరెడ్డి , ప్రిన్సిపల్ రవి నాయక్ , ఎమ్మార్వో శ్రీనివాస్ , జెడ్పీటీసీ ఓబుల్ రెడ్డి , మార్కెట్ యార్డ్ చైర్మన్ రవీంద్రబాబు , ఎంపీటీసీలు, సర్పంచ్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పరిటాల రవీంద్ర 65వ జయంతి సందర్భంగా రక్తదానం




బాపట్ల జిల్లాప్రజాపాలన ప్రతినిధి:తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రివర్యులు స్వర్గీయ పరిటాల రవీంద్ర 65వ జయంతి సందర్భంగా ఆగస్ట్ 30వ తేదీన రేపల్లె ఎమ్మెల్యే శ్రీ అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో పరిటాల యువసేన అధ్యక్షులు శ్రీ దండమూడి ధరణి కుమార్ గారి సారధ్యంలో రేపల్లె ఎంసిఏ ఫంక్షన్ హాల్ నందు జరిగే రక్తదాన శిబిరం కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ శ్రీ లివేగేశన నరేంద్ర వర్మ.

## విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణకు చర్యలు



భీమవరం, ఆగస్టు 24 (ప్రజాపాలన ప్రతినిధి) : జిల్లాలో ఉన్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలలో అత్యధిక ఫీజుల వసూలు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరు క్యాంపు కార్యాలయంలో సంబంధిత అధికారులతో ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలో అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నట్లు వివిధ ఫిర్యాదులు అందిన కారణంగా కలెక్టర్ వాటిపై సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని కొన్ని ప్రైవేట్ కళాశాలలు, పాఠశాలలలో బిల్డింగ్ ఫీజ్ వసూలు చేస్తున్నారని వాటిపై ప్రత్యేక పరిశీలన చేయాలని ఆదేశించారు. జిల్లాలో 38 ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు ఉన్నాయని అందులో 16 బాయ్స్, 22 గర్ల్స్ వసతి గృహాలు ఉన్నాయని ఆమె తెలిపారు. ప్రైవేటు పాఠశాలలలో అడ్మిషన్లు రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించాలని జిల్లా కలెక్టరు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ దేవరకొండ అఖిల, డిఈవో ఆర్. వెంకటరమణ, ఆర్ఐవో కె. చంద్రశేఖర్, డిస్టిక్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమలపై ప్రత్యేక దృష్టి సారించాలి: కలెక్టర్ పి.ప్రశాంతి



భీమవరం, ఆగస్టు 24 (ప్రజాపాలన ప్రతినిధి) :జిల్లాలోని మూతపడిన పరిశ్రమలపై ప్రత్యేకశ్రద్ధ వహించి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. బుధవారం స్థానిక కలెక్టరు క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన డిస్టిక్ ఇండస్ట్రియల్ అండ్ ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 52 మూతపడిన పరిశ్రమల వారిని పిలిపించి వారి అవసరాలను, ఇబ్బందులను తెలుసుకొని వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో పరిశ్రమల స్థాపనకు సింగిల్ విండో పోర్టలుకు 53 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 41 దరఖాస్తులను ఆమోదించగా మూడు దరఖాస్తులు వివిధ కారణాలచే తిరస్కరించడం జరిగిందని ఇంకా తొమ్మిది దరఖాస్తులు పరిష్కరించవలసి ఉందని ఆమె తెలిపారు. ఎమ్.ఎస్.ఎం.ఈలకు సంబంధించి 69 క్లైములకు రెండుకోట్ల 83 లక్షల 37,524 రూపాయలు మంజూరుచేయడం జరిగిందని ఆమె వివరించారు. జిల్లాలో పరిశ్రమలకు వారు చెల్లించే జీఎస్టీ ఆధారంగా హెల్త్ ఎనాలసిస్ చేయడం జరిగిందని వాటిలో 69 యూనిట్లకు నెగిటివ్ ఎనాలసిస్ వచ్చిందని ఆమె తెలిపారు. జిల్లాలో ఉన్న 62 పరిశ్రమల వారితో సంప్రదించగా 471 విద్యార్థులకు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ ఇచ్చేందుకు అవకాశంఉందని కలెక్టరు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి.ఆదిశేషు, అపెండా డీడీ బియాక్, క్వాయర్ బోర్డు రీజినల్ అధికారి ఏసుదాసు, జిల్లా అసిస్టెంట్ కమిషనర్ సేల్సుటాక్స్ ఏడి పి. రాజకుమార్, మత్స్యశాఖ అధికారి కె.యస్.వి నాగలింగాచార్యులు, జిల్లా ట్రాన్సుపోర్టు అధికారి, డిస్టిక్ ఫైర్ ఆఫీసరు బి.శ్రీనివాస్, ఏడి మైన్స్, వివిధరంగాల పారిశ్రామికవేత్తలు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

## ఆటో నగర్ కోసం స్థలాలను పరిశీలించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి , జెసి శ్యామ్ ప్రసాద్



నరసరావుపేట.ఆగస్టు 24.(ప్రజాపాలన ప్రతినిధి) :లినరసరావుపేట పట్టణ ఆటో నగర్ వాసులు కల సాకారం దిశగా నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి వడివడిగా అడుగులు ముందుకు వేస్తున్నారు. ఆటో నగర్ కోసం అనువైన స్థలం కోసం బుధవారం నాడు కొత్తపాలెం, ఉప్పలపాడు పంచాయతీల పరిధిలోని పలు భూములను పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. నేషనల్ హైవే కూ దగ్గరగా ఉండటంతో పాటు.. పట్టణానికి సమీపంలో ఉండేలా ఆటో నగర్ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటున్నారు. త్వరలోనే ల్యాండ్ అక్వేజిషన్ కూడా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఉచిత పశు వైద్య శిబిరం ప్రారంభించిన సర్పంచ్ పెనుమల సునీత




అమలాపురం( ప్రజా పాలన): అమలాపురం మండలం బండారులంక గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత అధ్యక్షతన వరద ప్రభావిత ప్రాంతంలోని పశువులకు రిలయన్స్ ఫౌండేషన్ మరియు నల్ల చారిటబుల్ ట్రస్ట్ వారు ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించి సుమారు 125 పశువులకు మినరల్ మిక్చర్ మరియు కాలుష్యం సిరప్లు ఉచితంగా పంపిణీ చేయబడినది పశువులకు గర్భ కోస వ్యాధి చికిత్స చూడి పరీక్షలు నిర్వహించి మందులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎండిఓ కాశి విజయ ప్రసాద్ జడ్పిటిసి పందిరి శ్రీహరి గోపాల్ నల్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ నల్ల పవన్ రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీ భద్రం, రమేష్. %ూజూ% అధ్యక్షులు దేంగేటి వీర వెంకట సత్యనారాయణ జిల్లా పశు సమర్ధక శాఖ అధికారి డాక్టర్ ఏ జైపాల్, డాక్టర్ సాహిత్య బుక్త డాక్టర్ శివరామకృష్ణ ఎంపీటీసీ సభ్యురాలు జానకి లక్ష్మి పాలకవర్గ సభ్యులు కొండ పద్మావతి గుత్తుల సత్తిబాబు ముసిని నాగరాజు ఉ ఒదుర్తి జీవరత్నం జక్కం చెట్టి శ్రీను గ్రామ పెద్దలు పశు వైద్య సహాయకులు నాగరాజు రమణ పశు వైద్య సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఈ క్రాప్ నమోదు పరిశీలించిన జిల్లా కలెక్టర్



వేటపాలెం, ఆగష్టు 24, ప్రజాపాలన : రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకుని, ప్రభుత్వ రాయితీలు పొందాలని, రైతులు పండించే ప్రతి పంటకు, ఈ క్రాప్ నమోదు చేయాలన్నారు. సాగులో ఎరువులు, పురుగు మందుల వినియోగం తగ్గించి, నాణ్యమైన దిగుబడులు పొందాలని, జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ అన్నారు. వేటపాలెం మండలం అక్కాయిపాలెం పంచాయతీ పరిధిలో,పంటల ఈ క్రాప్ నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సలహా మండలి (ఆర్బికె) చైర్మన్ పల్లప్రోలు శ్రీనివాసరావు మండలంలోని ఈ క్రాప్ నమో దు వివరాలను తెలియజేస్తూ, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. చీరాలఎమ్మెల్యే కరణం. బలరామ్, వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి కరణం వెంకటేష్ లు రైతుల సంక్షేమానికి చేస్తున్నకృషిని తెలియజేస్తూ, రైతుల సమస్యలపరిష్కారానికి, చేయూతనందించాలని జిల్లా కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. చీరాల వ్యవసాయసలహామండలి చైర్మన్ కావూరి. రమణారెడ్డితో కలిసి, ఎత్తిపోతలపథకాల లిఫ్టుఇరిగేషన్‌ల ద్వారా, సరఫరా అవుతున్న సాగునీటిలో, డ్రైనేజీ, రసాయనవ్యర్థాలు కలవకుండా, ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని, ఇటీవల జాయింట్ కలెక్టర్ శ్రీనివాసు కు వినతిపత్రం అందించామని గుర్తుచేశారు. లిఫ్ట్ఇరిగేషన్ మీద ఆధారపడి, పంటలు సాగుచేసుకుంటున్నామని, ఆయకట్టు చివరిభూముల కు సాగునీరు అందడం లేదని, అక్కాయపాలెం రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. పైప్ లైన్స్ ద్వారా, అక్కాయపాలెం చివరి భూములకు, నీరు అందించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ ఈ క్రాప్ బుకింగ్ వలన కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జె.డి అబ్దుల్ సత్తార్, చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, చీరాల తహసీల్దార్ ప్రభాకరరావు, వేటపాలెం తహశీల్దార్ సంధ్యశ్రీ, చీరాల మున్సిపల్‌కమిషనర్ మల్లేశ్వరరావు, సర్వే డి.ఐ. శ్రీనివాసరావు, వ్యవసాయసలహామండలి ఛైర్మన్ పల్లపోలు శ్రీనివాసరావు, డైరెక్టర్ జె.వి.రామారావు, వ్యవసాయశాఖ అధికారులు, పలు శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లా ధార్మిక సెల్ కో-కన్వీనర్ గా సోమేశ్వరశర్మ



నియామకపత్రం అందజేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు ఎం. వి. రమణారావు

వేటపాలెం, ఆగష్టు 24, ప్రజాపాలన : భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలమేరకు, హిందూధర్మ పరిరక్షణ కోసం, కృషి చేయాలని, బిజెపి బాపట్ల జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకటరమణారావు పిలుపునిచ్చారు. జిల్లాఅధ్యక్షులు రమణారావు ఆధ్వర్యంలో, దేశాయిపేటకు చెందిన సిద్ధి. నాగసోమేశ్వరశర్మని, బిజెపి బాపట్లజిల్లా ధార్మిక సెల్ కో-కన్వీనర్ గా నియమించారు. బిజెపి రాష్ట్ర ప్రముఖ నాయకులతో కలిసి, సిద్ధినాగ సోమేశ్వరశర్మకు, ధార్మిక సెల్ కో కన్వీనర్ నియామకపత్రాన్ని, జిల్లాఅధ్యక్షులు రమణారావు అందజేశారు. బిజెపి బాపట్ల జిల్లా ధార్మిక సెల్ కో-కన్వీనర్ సిద్ధి నాగ సోమేశ్వర శర్మ మాట్లాడుతూ, గ్రామ, పట్టణ దేవాలయవ్యవస్థల పురోభివృద్ధికి,ధార్మికపరమైన, అర్చకపురోహితులకు ఉన్న సమస్య ల పరిష్కారానికి, ధర్మ పరిరక్షణ కోసం, పార్టీ సిద్ధాంతా ల కనుగుణంగా, కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఆర్టిజన్‌సెల్ కన్వీనర్ కొండమూది బంగారుబాబు, బిజెపి స్టేట్‌కౌన్సిల్ నంబర్ జవ్వాజి నాగమల్లేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని రక్షించుకుందాం.. అమరావతి రాజధానిని కాపాడుకుందాం

మచిలీపట్నం టౌన్ : 24 ఆగస్టు ప్రజాపాలనవచ్చేనెల 12వ తేదీ నాటికి అమరావతి రాజధాని పరిరక్షణ కోసం అమరావతి రైతులు చేస్తున్న నిరసనలు వెయ్యి రోజులకు చేరుకుంటున్న ఈ వైసీపీ పాలకులకు ఏమాత్రం బాధ కలగకపోవడం సిగ్గుచేటు... టీడిపి తెలుగు రైతు మచిలీపట్నం పార్లమెంటు అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ. తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ తెలుగు రైతు అధ్యక్షుడు, మచిలీపట్నం మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్, గోపు సత్యనారాయణ మచిలీపట్నంలోని టీడిపి పార్లమెంట్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో మాట్లాడుతూ, తుగ్లక్ వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించకుంటే, రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్ధకం అన్నారు. అమరావతి రాజధాని విషయంలో వైసీపీ ప్రభుత్వ విధానాలను న్యాయస్థానాలు తప్పు పట్టినా, మూడు రాజధానులు అంశాన్ని తెరపైకి వైసీపీ పాలకులు తెస్తున్నారు అంటే రాజ్యాంగం పట్ల వైసీపీ పాలకులకు చిత్తశుద్ధి లేదు అన్నారు. హైకోర్టు వారి తీర్పు తర్వాత కూడా పార్లమెంటులో వైసీపీ ఎంపీ చేత ప్రైవేటు బిల్లు పెట్టించడం మహా తుగ్లక్ నిర్ణయం అంటూ ధ్వజమెత్తారు. మహా పాదయాత్ర రెండో విడత పాదయాత్ర ఆవశ్యకతను అమరావతి రాజధాని రైతులు ప్రజలకు తెలియజేస్తూ పర్యటిస్తారు అన్నారు. రాష్ట్రాన్ని రక్షించుకుందాం, అమరావతి రాజధానిని కాపాడుకుందాం అనే నినాదంతో అమరావతి రైతుల పాదయాత్ర కొన సాగుతుంది అన్నారు. వచ్చే నెల 12 వ తేది నుండి అమరావతి నుంచి అరసవల్లి వరకు జరిగే అమరావతి రైతుల పాదయాత్రకు ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర విభజన చట్టంలో పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు మన హక్కు అయిన పోలవరాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం భ్రష్టు పట్టించింది అన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రధానమంత్రిని పదేపదే కలసి వినతి పత్రాలు ఇవ్వడమే కానీ ఒక్క రూపాయి తెచ్చింది లేదు అన్నారు. విభజన చట్టంలోని హామీలకై వైసీపీ పార్లమెంటు సభ్యులు పోరాడటం లేదు అన్నారు. వైసీపీకి ఎంపీలు, రాజ్యసభ సభ్యులు కలిపి 31 మంది ఉన్నా ఫైనాన్స్ డిపార్ట్మెంట్, ప్రధానమంత్రి కార్యాలయం పై మన రాష్ట్రానికి రావలసిన నిధుల కోసం ఒత్తిడి తీసుకురాకపోవడం దురదృష్టకరం అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం మనమంతా సిద్ధం కావాలి అన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ ప్రచార కార్యదర్శి, పి.వి. ఫణి కుమార్, మచిలీపట్నం నగర కార్పోరేషన్ 45వ డివిజన్ టీడిపి అధ్యక్షుడు, గంజాల రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మండపేట ఎమ్మెల్యేని అరెస్టు చేసి విడుదల చేసిన పోలీసులు

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోసం జిల్లా మండపేట**



మండపేట:ఆగష్టు 24 ప్రజాపాలన ప్రతినిధి :నియోజకవర్గం . శాసనసభ్యులు వేగుళ్ళ జోగేశ్వరరావు ను ఈరోజు మండపేట సర్కిల్ ఇన్ స్పెక్టర్ మండపేట పార్టీ కార్యాలయం వద్ద అరెస్టు చేసి గంగవరం పోలీస్ స్టేషన్ లో విడుదల చేశారు. వివరాల్లోకి వెళితే మండపేట ఎమ్మెల్యే మండపేట నియోజకవర్గం లో రోడ్ల పరిస్థితి చాలా దారుణంగా ఉన్నాయని వాటి వల్ల అనేక మందిలఇబ్బందిపడుతూ...హాస్పటల్లో పాలవుతున్నారని, ఈ సమస్య దృష్టిలో పెట్టుకొని ఒక శాసన సభ్యుడిగా ప్రజలకు అండగా నిలబడి వారికి ప్రయోజన కరంగా నిలబడాలని ఉద్దేశంతో ..ఈరోజు నేను ప్రెస్ మీట్ ద్వారా మండపేట ద్వారపూడి రోడ్డు పై రేపు ధర్నా కి మద్దతు పలకాలని ఆయన మీడియా ద్వారా విజ్ఞప్తి చేశారు. దానికి అనుగుణంగా ఈరోజు బుధవారం ధర్నా కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీతో పాటు జనసేన, కాంగ్రెస్, ఎమ్మార్పీఎస్ , ప్రజా సంఘాలు ఎమ్మెల్యే కు మద్దతుగా నిలిచాయి. ఇది గమనించిన పోలీసులు ధర్నా జరిపితే అల్లర్లు కలిగే ప్రమాదం ఉందని ముందస్తుగా నియోజకవర్గంలో 144 సెక్షన్ అమలులో ఉంది . కనుక ఏటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకూడదని మండపేట సర్కిల్ ఇన్ స్పెక్టర్ శివారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జోగేశ్వరరావు తో పాటు 17 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారిని ముందుగా రామచంద్ర పురం పోలీస్ స్టేషన్ కి గాని తెలియజేసి తరువాత గంగవరం పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు. తదుపరి అక్కడ ఆయనను విడుదల చేశారు. ఆయనకు మద్దతుగా మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం, మాజీ ఎమ్మెల్సీ వి.వి.వి చౌదరి. మరియు జిల్లా నాయకులు ఆయనను కలుసుకుని ఆయను పరామర్శించి ఆయనకు బలంగా నిలిచారు. అయితే రోడ్డు విషయంలో జోగేశ్వరరావు సెంటర్లు గవర్నమెంట్ సంవత్సరం 6 నెలలు క్రితం 25 కోట్ల తో టెండర్లు పిలిచిని, కాంట్రాక్టర్ కు రోడ్డు నిర్మాణం చేయాలని అప్పగించిన , తరవాత కూడా రోడ్లు వేయడం ఏందుకు ఆలస్యం అవుతుందో తెలియని పరిస్థితి లోనేను ధర్నాకు దిగి నాన్ని ఆయన మీడియా ద్వారా మాట్లాడారు. అయితే ఈరోజు ఈ గోడవ కారణం గా మండపేట నుంచి ద్వారపూడి వెళ్ళే రోడ్లు నిర్మాణాన్ని హుటాహుటిన చేపట్టారు. ఈ విషయమై మండపేట నియోజకవర్గ ప్రజలు ఎమ్మెల్యే పెట్టిన ఈ ధర్నా కార్యక్రమం విజయ వంతం అయిందని, ఎమ్మెల్యే జోగేశ్వర రావు ని పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ,పార్టీ నాయకులు కార్యకర్తలు ,అభినందించిన ట్లు కార్యకర్తలు పేర్కొన్నారు.

## మచిలీపట్నంలో ఆకస్మిక తనిఖీ చేపట్టిన సివిల్ జడ్జి..



మచిలీపట్నం టౌన్: 24 ఆగస్టు ప్రజాపాలన: కృష్ణా జిల్లా మచిలీపట్నం లో బుధవారం జిల్లా .సివిల్ జడ్జి పద్మ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. తనిఖీ లో భాగం గా ఆమె డీమార్ట్ ను మరియు వరుణ్ బజాజ్ షోరూమ్ ను తనిఖీ చేసారు కాగావరుణ్ బజాజ్ షోరూమ్ లో పనిచేస్తున్న కార్మికులకు సకాలంలో జీతాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. డీమార్ట్ యాజమాన్యం తో మాట్లాడుతూ, కాంట్రాక్ట్ గా పనిచేసే ఉద్యోగులు, డీమార్ట్ యాజమాన్యం పరిధిలో ఉన్న ఉద్యోగులకు ఉన్న తేడా మరియు స్త్రీలు ఇబంది పడకుండా వాళ్ళకు రెస్ట్ రూమ్స్ , తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీడియా తో మాట్లాడుతూ, షాప్ అండ్ ఎస్టాబ్లిష్ చట్టం మరియు కార్మిక చెట్టాల గురించి అవగాహన కోసం ఆయా కంపెనీల యాజమాన్యాలు పనిచేస్తున్న ఉద్యోగులకు జీతాలు, మరియు ఎవరు అయితే ఉద్యోగాలు వారికి ఉద్యోగ దృవిరణ పాత్రల ద్వారా ఉద్యోగాల లో చేరుకున్నారా, చేరిన తర్వాత ఉద్యోగులను జీతాలు ఇవ్వకపోయినా, ఒక ఉద్యోగి తాను చేస్తున్న ఉద్యోగాన్ని మాన వేసిన తర్వాత వాళ్లకు రావలసిన జీతమును అందిస్తున్న రాలేదా, స్త్రీలకు ప్రత్యేకమైన వసతులు ఉన్నాయా లేదా తదుపరి అంశాలపై ఎలాంటి సమస్యలు ఉన్నా షాప్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం ద్వారా బాధిత ఉద్యోగి కోర్టులో కేసు నమోదు చేస్తే , ఫీజు లేకుండా కేటగిరి వైస్ కేసును తీసుకొని బాధిత ఉద్యోగి న్యాయం చేకూరుస్తానని ఇలాంటి చట్టాల గురించి అవగాహన కోసంఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో లేబర్ ఆఫీసర్ మరియు అధికారులు పాల్గొన్నారు.

## కారంపూడి ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా ఆత్మకూరు శివరామకృష్ణ



కారంపూడి... ఆగస్టు 24..ప్రజాపాలన....ప్రతినిధి :పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య పెద్దల సమావేశంలో కారంపూడి ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడిగా ఆత్మకూరు శివరామకృష్ణను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ప్రధాన కార్యదర్శిగా గర్రె సుధాకర్ కోశాధికారిగా కొత్త శ్రీనివాసరావు ఉపాధ్యక్షుడిగా నాగబాబు జాయింట్ సెక్రటరీగా గొడవర్తి శివరామకృష్ణ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం నాయకులు నూతనంగా ఎన్నుకోబడిన అందరికీ దృశ్యాల వాళ్ళతో సన్మానించారు.

## ముఖ్యమంత్రి సభకు సర్వం సిద్ధం చేసిన అధికార యంత్రాంగం



మచిలీపట్నం కలెక్టరేట్: 24 ఆగస్టు ప్రజాపాలన :నేతన్న నేస్తం పథకం అర్హులైన లబ్ధిదారులకు నాల్గవ విడత ఆర్థిక సహాయం రాష్ట్రవ్యాప్త పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గురువారం ఉదయం పాల్గొననుండడంతో కలెక్టర్‌పి. రంజిత్ బాషా ఏర్పాట్లను బుధవారం ఉదయం మరోమారు పరిశీలించారు. పెదన తోటమూలలో ముఖ్యమంత్రిచే నిర్వహించే భారీ బహిరంగ సభ స్థలాన్ని, హుస్సేన్ పాలెంసమీపంలోని హెలిప్యాడు కోసం కేటాయించిన స్థలాన్ని కలెక్టర్ పరిశీలించారు. మధ్యాహ్నం నుంచి జిల్లాజాయింట్ కలెక్టర్ మహేష్ కుమార్ రావిరాల బహిరంగ సభ జరిగే స్థలానికి చేరుకొని వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలించారు. మాజీ మంత్రివర్యులు, కృష్ణాజిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు, మచిలీపట్నం శాసనసభ్యులు పేర్నివెంకట్రామయ్య (నాని) పలువురు నాయకులు పార్టీ కార్యకర్తలతో సమావేశం అయ్యారు ముఖ్యమంత్రికార్యక్రమం విజయవంతం అయ్యేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. తోటమూల బహిరంగ సభ ప్రాంతం మొత్తం బారికేడింగు, భూమి చదును ఏర్పాటు చకచగా పూర్తిచేశారు, సభా ప్రాంగణమంతా భారీ షామియానాను ఏర్పాటుచేశారు. సభాస్థలికి చేరుకొనేందుకు అప్రోచ్‌రోడ్లు, హెలిప్యాడు ఏర్పాట్లు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎంతో శ్రద్ధతో జరుగుతున్న పనులనుఅధికారులతో కలిసి సమీక్షించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. పెదన నుంచి తోటమూల చుట్టుపక్కల రోడ్లన్నీ వైఎస్ఆర్సిపి జెండాలతో ఆకుపచ్చ నీలిరంగుగామారిపోయాయి. సభ ఏర్పాట్లను రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ ఇప్పటికే పరిశీలించగా. జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీ, డిఆర్డీ, ఆర్డీవో తదితర ఉన్నతాధికారులు పర్యవేక్షిస్తున్నారు. కృష్ణా,ఎన్టీయార్, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి పోలీసులు ముఖ్యమంత్రి కార్యక్రమానికి బందోబస్తు విధులకుహాజరయ్యారు. పెదన మార్కెట్ యార్డ్ లో వందలమంది పోలీసులు పోలీసుల ఫాల్ ఇన్ కార్యక్రమంజరిగింది . ఎవరి విధులు ఏమిటో పోలీస్ ఉన్నతాధికారులు తమ సిబ్బందికి నిర్దేశించారు. బాంబుల ఉనికిపసిగట్టే పోలీస్ జాగిలాలు సభాస్థలి, హెలిప్యాడ్ వద్ద పలుమార్లు తిరిగేయి. లక్షలాదిమందికి పైగా ప్రజలు ఈసభకు హాజరుకానున్నారని నేతలు అంచనా వేస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రసంగాన్ని వీక్షించడానికి ప్రాంగణం లోపల, బయట వైపు ఎల్ఈడీ స్క్రీన్లను ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రిజగన్మోహన్ రెడ్డి బహిరంగ సభ నేపథ్యంలో పెదన పట్టణంలో ట్రాఫిక్ నిబంధలను విధించారు. రద్దీ ఏర్పడకుండా ట్రాఫిక్ వేరు మార్గాలలోకి మళ్ళించారు.

## పాస్‌పోర్టు పోయినది

డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం మండలం నాపేరు పెట్టా భవాని వైఫ్ ఆఫ్ దుర్గారావు మా గ్రామం కోడూరుపాడు నేను మా అమ్మగారి ఇంటినుండి మా అత్తవారి ఇంటికి వస్తుండగా నా పాస్ పోర్టు మార్గం మధ్యలోపడి పోయినది. పాస్ పోర్ట్ నంబర్ 53801469 మార్గం మధ్యలో పడిపోయింది దయచేసి నా పోస్ట్ పోర్ట్ దొరికిన యడల నాకు అందజేయాలని కోరుతున్నాను.

**సంప్రదించవలసిన నెంబర్లు**
**9951230704**
**8186946029**
**919848713176**

## రైతులు ఆర్థికంగా నిలద్రొక్కుకోవటమే ఎమ్మెల్యేబలరామ్, వైసీపీ ఇన్చార్జి వెంకటేష్ ల లక్ష్యం.- చైర్మన్ కావూరి రమణారెడ్డి



చీరాల, ఆగష్టు24, ప్రజాపాలన : రైతాంగ శ్రేయస్సే లక్ష్యంగా, రైతుల సంక్షేమమే ధ్యేయంగా,ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులం దరికీ అందజేస్తూ, రైతులు ఆర్థికంగా నిలద్రొక్కుకోవాలనే, రైతుల కష్టాలు తెలిసిన చీరాల ఎమ్మెల్యే కరణం బలరామ్, వైసిపి ఇన్చార్జి కరణం వెంక టేష్ లు, చేస్తున్న కృషి అమోఘమని, వ్యవసాయ సలహా మండలి(ఆర్బికే) చైర్మన్ కావూరి. రమణారెడ్డి స్పష్టం చేశారు. చీరాల మండలం కావూరువారిపాలెంపంచాయతీ ఆర్.బి.కే. సెంటర్ నందు, ఉద్యానవనశాఖ సౌజన్యంతో నిర్వహించిన, తోటబడి కార్యక్రమంలో ముఖ్యఅతిథి గా చైర్మన్ రమణారెడ్డి పాల్గొన్నారు. పూలతోటలసాగు, సస్యరక్షణ, ప్రభుత్వం అందించే సబ్సిడీరుణాల వివరాలను రైతులకు తెలియజేశారు. తక్కువ పెట్టు బడితో అధిక లాభం పొందడం, పూల తోటల సాగు ద్వారా సాధ్యమని పేర్కొన్నారు. పలు అంశాలపై సమీక్షించి, పలు సూచ నలు, సలహాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్ బి కే చైర్మన్ కావూరి రమణారెడ్డి తోపాటు ఆర్బికే అధికారిణి ఏమేలియా, వ్యవసాయ సలహా మండలి సభ్యులు చిన్న పిచ్చిరెడ్డి, కావూరి కొండల రెడ్డి, బంగారు రెడ్డి,రైతులు, ఆర్ బి కే సిబ్బంది పాల్గొన్నారు,

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ హెూదా కల్పించడం పట్ల ఎం.ఎల్.హెచ్.పి.ల హర్షం




చీరాల, ఆగష్టు 24, ప్రజాపాలన : మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ (ఎం.ఎల్.హెచ్.పి.) లకు కమ్యూనిటీ హెల్త్ఆఫీసర్లుగా హెూదాను కల్పించ డం పట్ల, చీరాల డివిజన్లోని పలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఎం.ఎల్.హెచ్.పి లు, హర్షం వ్యక్తంచేస్తూ, థాంక్యూ సీఎం సర్ అంటూ ప్ల కార్డుల ప్రదర్శన చేస్తూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తమకృతజ్ఞతలు తెలియజేశారు. చీరాల ప్రధాన పురవీధులలో ర్యాలీగా, థాంక్యూ సీఎం సర్ అంటూ ప్లకార్డులను ప్రదర్శిస్తూ,స్థానిక గడియారస్తంభంసెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో వేటపాలెం పీ.హె చ్.సి.కి చెందిన ఎం.ఎల్.హెచ్.పి.అపర్ణ మాట్లాడుతూ, గతంలో ఈ ప్రతిపాదన ఉన్నప్పటికీ, కేవలం ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వం చొరవ తీసుకొ ని, కమ్యూ నిటీ హెల్త్ ఆఫీసర్లుగా పేర్కొనటం హర్షనీయమని, అలాగే తమ అర్హతలకనుగుణంగా వేతనాలు చెల్లిస్తే, జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈపురుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఎం.ఎల్.హెచ్.పి.ప్రేమ్సాగర్, అభిరూప్ లు మాట్లా డుతూ, మేల్ నర్సుల ను ఇంతవరకు ఏ ప్రభుత్వం కూడా, పరిగణన లోకి తీసుకోలేదని, కేవలం జగన్ ప్రభుత్వం తమను గుర్తించి,కీలక పదవిలో నియమించ డం ఆనందంగా ఉందన్నారు.తమ బాధ్యతలను మరోసారి గుర్తు చేశారని, ముఖ్యమంత్రి ఆశయాల మేరకు, ఆరోగ్య శాఖను బలోపేతం చేయడానికి శ్రమిస్తామన్నారు.చీరాల డివిజన్ పరిధిలోని ఈపూరుపాలెం, చినగంజాం, సంతరావూరు, పందిళ్ళపల్లి వేటపాలెం, కారంచేడు తదితర పి.హెచ్.సి.లకు చెందిన మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్లు పాల్గొన్నారు.

## ఆజాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డికి కి సన్మానం



నరసరావుపేట 24 ఆగస్ట్ :(ప్రజాపాలన ప్రతినిధి): స్వచ్ఛంద సేవా సంస్థ ఆజాద్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో ఘనంగా నిర్వహించినందుకు అధికారులను ఎప్పటికప్పుడు సమన్వయ పరుస్తూ వేడుకలను ఘనంగా నిర్వహించినందుకు నరసరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. పల్నాడు జిల్లా అయిన సందర్భంగా మొదటిసారి స్వతంత్ర వేడుకలను కలెక్టర్ జాయింట్ కలెక్టర్ జిల్లా ఎస్పీ కలిసికట్టుగా పనిచేసే వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపిటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఆజాద్ ఫౌండేషన్ సేవలు చక్కగా చేస్తున్నారని, కరోనా టైములో కూడా మంచి సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆజాద్ ఫౌండేషన్ చైర్మన్ పగడాల నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టు నందిగం సుధీర్ బాబు, కందుల అనిల్, కుమార్, టి శ్రీనివాసరావు,నరసరావుపేట ఆంధ్ర పత్రిక రిపోర్టర్ బి. శ్రీనివాసరావు,పల్నాడు కాకతీయ ఇంచార్జ్ పదార్తి ప్రసాద్,మల్లికార్జునరావు, %న% టివి సీఈవో శ్యామ్, పల్నాడు వార్త ఎడిటర్ బి. శ్యామ్, కొనిజేటి రమేష్, కొత్తూరి రమేష్ ది క్రైమ్ న్యూస్,ప్రభుదాస్ , కె.వసంత బాబు , %ఎఱ% న్యూస్ పల్నాడు ఇంచార్జ్ షాహీద్, %ఎఱ% న్యూస్ నరసరావుపేట రిపోర్టర్ షైక్ నాగూర్,ప్రజా వాణి పల్నాడు ఇంచార్జ్ దాసరి నాగేశ్వర రావు,నరసరావుపేట 19 టీవీ రిపోర్టర్ వసంత్,నరసరావుపేట ఆంధ్ర ప్రభ సీనియర్ రిపోర్టర్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవా అవార్డు గ్రహీత పి.గన్నవరం ఎంపీడీవో కే.ఆర్.విజయకు సన్మానం



పి గన్నవరం (విశ్వం వాయిస్ న్యూస్) ఈనెల 15వ తారీకు స్వాతంత్ర దినోత్సవ వజ్రోత్సవంలో కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ కోనసీమ జిల్లా కార్యాలయంలో జరిగిన వేడుకల్లోవిధినిర్వహణలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను పి. గన్నవరం మండలపరిషత్ అభివృద్ధి అధికారిగా విధులు నిర్వహిస్తున్న కె.ఆర్ విజయకు జిల్లా ఇంచార్జ్.మరియు.గృహ నిర్మాణశాఖమాత్యులు జోగిరమేష్.మరియు.డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాకలెక్టర్.హిమాన్స్ శుక్లా చేతులమీదుగాఉత్తమ సేవాపురస్కారంమరియు బెస్ట్ఎంపీడీవో అవార్డు వచ్చిన సందర్భంగా బుధవారం పి. గన్నవరం మండలపరిషత్ హాలులో మండల పరిషత్ అధ్యక్షురాలుఅంబటి భూలక్ష్మికోటేశ్వరావు అధ్యక్షతనఏర్పాటుచేసిన సన్మానసభకుపి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ఎంపీడీవో కేఆర్ విజయను.దుస్సాల్వాతో సత్కరించి మెమొంటో అందజేశారు ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూనిత్యం ప్రజల్లోఉండిఅధికారులు తమ బాధ్యతను నిర్వహిస్తే ప్రతిఒక్కరికిఅవార్డులు దక్కుతాయనిఅన్నారు మండల పరిషత్తు అధ్యక్షరాలు అంబటిభూలక్ష్మీ మాట్లాడుతూ పి గన్నవరం మండల అభివృద్ధి అధికారినిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే గోదావరి వరదలు రావడంతో అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలను సక్కపెట్టిన ఎంపీడీవో కేర్ విజయకు ఈ అవార్డు రావడం మా అందరికీ ఆనందంగా ఉందన్నారు ఈ సందర్భంగా ఎంపీడీవో కేఆర్ విజయ మాట్లాడుతూ వరదల సమయంలో నాకు సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్క అధికారికి ప్రజలకు ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల పిగనూరు మండల అధ్యక్షురాలు అంబటి భూలక్ష్మి కోటేశ్వరావు మండల సమైక్య అధ్యక్షులు ఆదిమూలం సూర్యనారాయణ.సర్పంచ్ సమైక్యఅధ్యక్షులుతోలేటి బంగారునాయుడు. మండల పరిషత్ వైస్ ప్రెసిడెంట్ నేలపూడి దామోదరం.ఎంపీటీసీలు పిల్లి మోషే.గనిశెట్టి నాగలక్ష్మి.అవనిగడ్డ సత్యనారాయణ.షేక్ దొరబాబు.యర్రాప్రగడ స్వర్ణలత.కొక్కిరిలక్ష్మి.గిడ్డి ఇందిరాప్రియదర్శిని. నాయకులు దొవ్మేటి దుర్గారావు.సర్పంచులు నూకపై ప్రసన్నకుమార్. వడలికొండ.కుసువే చంద్రకళా.వెంకటేశ్వరరావు. అధికారులు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ కో హెలినా.పంచాయతీ సెక్రెటరీ జి.జి.వి.కె.కుమార్ ఏపీవో చంద్రమోహన్ మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ మండల పరిషత్ అధికారులు సిబ్బంది మండల అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు

## విజ్ఞాన్స్లో న్యాక్ అక్రిడిటేషన్ ప్రాసెస్పై అవేర్నెస్ ప్రోగ్రాం




పొన్నూరు ఆగస్టు24 ప్రజాపాలనా ప్రతినిధి :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్ట్మెంట్ ఆఫ్ ఐక్యూఏసీ ఆధ్వర్యంలో " బ్రెయిన్స్టార్మింగ్ సెషన్ ఆన్ రివైజ్డ్ అక్రిడిటేషన్ ఫ్రేమ్ వర్క్ ఆఫ్ న్యాక్ ( అఫ్లియేటెడ్ అండ్ అటానమస్) ఫర్ హెచ్ఈఐఎస్" అనే అంశంపై మహారాష్ట్ర రాష్ట్రం పూణె సమీపంలోని బరామతిలో ఉన్న విద్యా ప్రతిష్ఠాన్స్ విద్యాసంస్థల ప్రతినిధులకు అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించామని యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణం బుధవారం తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ యూనివర్సిటీ డీన్ ఐక్యూఏసీ డాక్టర్ ఎం.రామక్రిష్ణా మాట్లాడుతూ న్యాక్ అక్రిడిటేషన్ సాధించాలనే యూనివర్సిటీలు ఎప్పటికప్పుడు సెల్ఫ్ అసెస్మెంట్తో పాటు కంటిన్యూస్ ఇంప్రూవ్మెంట్ సాధించాలని పేర్కొన్నారు. కరికులర్ ఆస్పెక్ట్స్, టీచింగ్%––%లెర్నింగ్ అండ్ ఎవాల్యూషన్, రీసెర్చ్, ఇన్నోవేషన్స్ అండ్ ఎక్స్టెన్షన్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అండ్ లెర్నింగ్ రిసోర్సెస్ కేటగిరీల్లో యూనివర్సిటీ ముందంజలో ఉండాలన్నారు. వీటితో పాటు స్టూడెంట్స్ సపోర్ట్ అండ్ ప్రోగ్రెస్సన్, గవర్నెనెన్స్, లీడర్షిప్ అండ్ మేనేజ్మెంట్, ఇనిస్టిట్యూషన్ వాల్యూస్ అండ్ బెస్ట్ ప్రాక్టీసెస్లో సత్తాచాటాలన్నారు. అఫ్లియేటెడ్ అండ్ అటానమస్ కాలేజీలు న్యాక్ అక్రిడిటేషన్ సాధించనట్లైతే విదేశాలలో ఉన్నత విద్యతో పాటు ఉపాధి అవకాశాలు బాగా మెరుగుతాయని తెలియజేసారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఐక్యూఏసీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సలహాదారు జూపూడి ప్రభాకర్ రావు కలిసిన ఎంఏ కె భీమారావు



అమలాపురం: ఆగష్టు 24 ప్రజాపాలన ప్రతినిధి :మాజీ ఎమ్మెల్సీ మాజీ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రస్తుత ప్రభుత్వ సలహాదారులు, పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు. జూపూడి ప్రభాకర్ రావు ను సామాజికవేత్త ,జాతీయ మాల మహానాడు అధ్యక్షులు భీమా రావు మర్యాదపూర్వకంగా కలిశారు. నిన్న మంగళవారం రాత్రి అమరావతి జూపూడి కార్యాలయంలో అమలాపురానికి అంబేద్కర్ కోనసీమ జిల్లా గా ప్రకటించి దళితులను మనోభావాలను గౌరవించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి కృతజ్ఞతలు జై భీమ్ జూపూడి ద్వారా తెలపటానికి.ఎమ్ ఎ కె భీమా రావు బృందం ఆయనను కలుసుకుని ఈ ఉద్యమానికి సహకరించిన ప్రభాకర్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.షెడ్యూల్డ్ కులాలకు సంబంధించిన పలు విధమైన సమస్యలను ఆయన దృష్టిలో పెట్టారు. మొదటగా ఎస్సీ ఎస్టీలకు అవసరాన్నిబట్టి ఎనిమిది లక్షలు ఆదాయ ధ్రువ పత్రాన్ని ఇవ్వాలని , షెడ్యూల్ కులాల వారికి సంక్షేమ పథకాలే ఆధారమని, అటువంటి పథకాలు పక్కాగా అమలు చేసి పార్టీకి ఓటు బ్యాంకుగా ఉన్న ఎస్సీల కుటుంబాలు ను. ఆదుకోవాలని , ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ కల్పించాలని ఆయన కోరారు. మరియు %ాజ ాు% లు పై జరుగుతున్నా హత్యలు ను నిరోధించటానికి ప్రత్యక్షమైన టీమ్ ను ఏర్పాటు చేయాలని భీమా రావు ఆయనను కోరారు.ఆయన సానుకూలంగా స్పందించి ఈ విషయాలన్నీ సీఎం జగన్మోహన్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్లి మీరు చెప్పిన విషయాలు అన్ని అమలయ్యే విధంగా కృషి చేస్తానని, మరియు మీరు పార్టీకి విజయానికి మీ వంతు కృషి చేయాలని ఆయన భీమా రావు బృందాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ మాలమహానాడు ప్రధాన కార్యదర్శి మరియు న్యాయవాది పినిపే రాధాకృష్ణ, నామాడి శివాజీ , ఉద్యమ నాయకులు సాపే బాలయోగి , తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలలో పారిశుద్ధ్య నిర్వహణ వందశాతం మెరుగుపరచాలి: జడ్పీ సీఈవో శ్రీనివాసరెడ్డి



పొన్నూరు ఆగస్ట్24 ప్రజా పాలన ప్రతినిధి : పొన్నూరు మండలం ఆరెమండ , ములుకుదురు గ్రామాలలో బుధవారం జిల్లా పరిషత్ సీఈవో శ్రీనివాసరెడ్డి పర్యటించారు. గ్రామాల్లో నెలకొల్పిన కంపోస్ట్ షెడ్లను ఆయన పరిశీలించారు. గ్రామంలోని చెత్తాచెదారాన్ని తీసివేసి కంపోస్ట్ షెడ్లలో భద్రపరచడమే కాకుండా చెత్త నుండి సంపద సృష్టించే విధానాన్ని ఆయన కార్యదర్శులకు వివరించారు. ప్రతి గ్రామంలో నూరు శాతం పారిశుద్ధ్యం మెరుగుపరిచి ప్రజలకు రోగాలు దరిచేరకుండా జాగ్రత్త వహించాలని ఆయన సూచించారు. మండలంలోని పూర్తయిన షెడ్లు, నిర్మాణ దశలో ఉన్న షెడ్లు, పనిచేస్తున్న షెడ్లు వివరాలను మండల పరిషత్ సూపరిండెంట్ శేషమాంబ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయా గ్రామాలలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి కేంద్రాల పనితీరు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ఆయా గ్రామాల కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టిన సిఐ నాగేంద్రకుమార్



కంచికచర్ల ఆగస్టు 24 ప్రజాపాలన ప్రతినిధి మండల పరిధిలోని దొనబండ కోరి రోడ్డు వద్ద ప్రమాదాల నివా రణకు సీఐ నాగేంద్ర కుమార్ బుధవారం ప్రత్యేక చర్య లు చేపట్టారు ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ హై దరాబాద్ నుంచి విజయవాడ 65వ జాతీయ రహదా రిపై జరుగుతున్న ప్రమాదాల నివారణలో భాగంగాదొ నబండ కోరి రోడ్డులో నుంచి కంకర్ లోడుతో వస్తున్న టిప్పర్లు వేగంగా జాతీయ రహదారిపై రాకుండా అలా గే హైదరాబాదు నుంచి విజయవాడ వచ్చే వాహనాల కు ప్రమాదాలకు గురికాకుండా కోరి రోడ్డు వద్ద నివా రణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు అలాగే ప్రతి ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు గురికాకుండా సురక్షి తంగా గమ్యం చేరుకోవచ్చు అన్నారు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు ఈ కార్య క్రమంలో. స్థానిక ఎస్ఐ సుబ్రహ్మణ్యం పోలీస్ సిబ్బం ది పాల్గొన్నారు

## నిరుపేదలకు నగదు వితరణ చేసిన అంజుమన్-ఎ ఇస్లామీయా




పొన్నూరు ఆగస్టు24( ప్రజా పాలన ప్రతినిధి):పొన్నూరు అంజుమన్–ఏ –ఇస్లామియా వెల్ఫేర్ సొసైటీ కమిటీ సభ్యులు బుధవారం పట్టణములోని నిరుపేదలకు నగదు వితరణ అందించారు. పొన్నూరు పట్టణంలో డఫ్ఫేట, షరాఫ్ బజార్ కు చెందిన ఇద్దరు వితంతువులకు ఒక్కొక్కరికి రూ. 10,000 చొప్పున అలానే ఇటకంపాడు రోడ్డు లో ఒక క్యాన్సర్ పేషెంట్ కి రూ.5000, ముబారక్ నగర్ చెందిన పంచర్ షాప్ లో పనిచేస్తూ క్షతగాత్రుడైన వ్యక్తికి రూ.10000 రూపాయలు ముస్లిం కుటుంబాలకు కమిటీ తరపున అందించారు.ఈ కార్యక్రమంలో అంజుమన్ అధ్యక్షుడు మాము తో పాటు కమిటీ సభ్యులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గంజాయి అక్రమ రవాణా పట్టివేత గోకవరం పోలీస్ సిబ్బంది



గోకవరం ఆగస్ట్ 24 ప్రజాపాలన ప్రతినిధి :తూర్పుగోదావరి జిల్లా గోకవరం గ్రామ శివారు గంగాలమ్మ తల్లి ఆలయ సమీపంలో ఉదయం 7 గంటల సమయంలో గోకవరం పోలీస్ సిబ్బంది పెట్రోలింగ్ చేస్తుండగా ఆ సమయంలో రంపచోడవరం వైపు నుండి కోరుకొండ వైపుగా అతి వేగంతో వెళుతున్న కారును ఆపగా ఆ కారు ఆపకపోయేసరికి పోలీస్ సిబ్బంది కారు వెనకవైపుగా వెళ్ళగా అంతట కారు డ్రైవరు గోకవరం గ్రామ శివారుణ గంగాలమ్మ తల్లి గుడి వద్ద కొత్తగా నిర్మిస్తున్న బ్రిడ్జి వద్ద ఉన్న మట్టి రాళ్లగుట్టను ఢీకొంది కారు ఆపి అక్కడనుండి అతడు పారిపోగా సిబ్బంది వెళ్లి చూసేసరికి ఆ కారులో ప్లాస్టిక్ మూటలు ఉన్నట్లు తదుపరి చర్య నిమిత్తం గ్రామ విఆర్వో అయిన దబ్బ శశికళ కు సమాచారం ఇవ్వడంతో ఆమె అక్కడికి చేరుకొని కారును పరిశీలించగా ఆ కారు వ్యాగన్ఆర్ కరు అందులో ఐదు ప్లాస్టిక్ మూటల నుండి గంజాయి వాసన గమనించి తదుపరి చర్య నిమిత్తం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు తదుపరి ఆ గంజాయిన కోరుకొండ సిఐ పవన్ కుమార్ రెడ్డి గోకవరం ఎస్ఐ శివ నాగబాబు గోకవరం ఎమ్మార్వో మరియు రెవెన్యూ సిబ్బంది సమక్షంలో పరిశీలించగా ఆ కారులొ గంజాయి సుమారు 126 కేజీలు ఉన్నట్లుగా గుర్తించారుఈ విషయంపై కేసు నమోదు చేసి ముద్దాయి ఆచూకీ పై దర్యాప్తు చేస్తున్నారు

# 'జనగణమన' బడ్జెట్ 100 కోట్లా?




రౌడీస్టార్ విజయ్ దేవర కొండ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో 'జనగణమన' తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఆర్మీ వార్ బ్యాక్ డ్రాప్ స్టోరీ. పూరి డ్రీమ్ ప్రాజెక్ట్ గా తెరకెక్కుతోంది. శ్రీకర స్టూడియోస్-పూరి కనెక్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. లైగర్ రిలీజ్ కి ముందే చిత్రాన్ని సెట్స్ పైకి తీసుకెళ్లి పూరి తన కాన్ఫిడెన్స్ ని మరోసారి రివీల్ చేసారు. లైగర్ ఫలితంతో సంబంధం లేకుండా జనగణమనని తెరకెక్కిస్తున్నారు. లైగర్ రిలీజ్ అయిన అనంతరం పూరి అండ్ టీమ్ జనగణమన బిజీలో పడతారు. అయితే ఈ సినిమా ఇప్పటికే ఓ షెడ్యూల్ ని సైతం పూర్తిచేసినట్లు తెలుస్తోంది. పూరి డ్రీమ్ ప్రాజెక్ట్ కావడంతో కేవం కథ బలంగానే సాగుతుందని అంతా అనుకున్నారు. కానీ సినిమా లో కథతో పాటు భారీ తనం కనిపిస్తుందని తెలుస్తోంది.సినిమా కోసం భారీ గా బడ్జెట్ కేటాయించినట్లు సమాచారం. దాదాపు 100 కోట్ల బడ్జెట్ తో చిత్రాన్ని సదరు సంస్థలు నిర్మిస్తున్నాయట. ఇందులో పూరి సొంత నిర్మాణ సంస్థతో పాటు దర్శకుడు వంశీ పైడిపల్లి కూడా నిర్మాణంలో భాగమయ్యారు. ఈ సినిమాతోనే వంశీ నిర్మాతగా మారుతున్నారు. తొలి ప్రయత్నంలోనే భారీగా వెచ్చిస్తున్నారు.ఇదంతా కేవలం పూరిపై ఉన్న నమ్మకంతోనేనని తెలుస్తోంది. ఇండియాలో వివిధ లొకేషన్లతో పాటు..విదేశాల్లోనూ కీలక షెడ్యూల్స్ ఉంటాయని తెలిసింది. షూటింగ్ కోసమే దాదాపు 5 నెలలకు పైగా సమయం పడుతుందిట. అటుపై పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఎక్కువగానే సమయాన్ని కేటాయిస్తున్నారు. ఇప్పటికే చిత్రాన్ని ఆగస్ట్ 3న రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించారు. అంటే సినిమా పూర్తిచేసి రిలీజ్ చేయడానికి దాదాపు ఏడాది సమయం పడుతుందని తెలుస్తోంది.పూరి ఇంత డిలే ఏ సినిమా విషయంలోనూ చేయలేదు. ఇప్పటివరకూ ఎంతో మంది స్టార్ హీరోల్ని డైరెక్ట్ చేసారు. ఎనిమిది నెలల్లోనే అన్ని పనులు పూర్తి చేసి ఆ సినిమాని రిలీజ్ చేసారు. కానీ ఏడాది సమయం తీసుకుని 'జనగణమన' చేస్తున్నారంటే? అతనెంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్నారో అర్ధం పడుతుంది. ఇకపై ఓ కొత్త పూరిని చూస్తారని ఇప్పటికే ఆయన స్టేట్మెంట్ ఇచ్చిన సంగతి తెలిసిందే. 'లైగర్' విజయం సాధిస్తే 'జనగణమన' కి మరింత ఉత్సాహంగా పనిచేస్తారు. ఆ సినిమా ఫలితం జనగణమన మార్కెట్ కి కీలక పాత్ర పోషించే అవకాశం ఉంది. మరి 'జెజీఎమ్' విషయంలో 'లైగర్' ఎలాంటి పాత్ర పోషిస్తుందో? మరికొన్ని గంటల్లో తేలిపోనుంది.

# ప్రభాస్ - మారుతి ప్రాజెక్ట్ పై క్రేజీ అప్ డేట్!



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'బాహుబలి' తరువాత అన్నీ హ్యూజ్ బడ్జెట్ లతో రూపొందుతున్నసినిమాలే చేస్తూ వెళుతున్నారు. ఈ మూవీ తరువాత తనకు ఏర్పడిన క్రేజ్ కు తగ్గట్టుగా బ్యాక్ టు బ్యాక్ భారీ ప్రాజెక్ట్ లు చేస్తూ వెళుతున్నారు. ప్రస్తుతం మూడు క్రేజీ ప్రాజెక్ట్ లలో ప్రభాస్ నటిస్తున్న విషయం తెలిసిందే. బాలీవుడ్ డైరెక్టర్ ఓం రౌత్ డైరెక్షన్ లో మైథలాజికల్ మూవీ 'ఆది పురుష్'లో నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ పూర్తి చేసుకుని రిలీజ్ కి రెడీ అవుతోంది.ఈ మూవీతో పాటు 'కేజీఎఫ్' డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్ లో అత్యంత భారీ స్థాయిలో రూపొందుతున్న హై ఓల్టేజ్ యాక్షన్ మూవీ 'సలార్' లో నటిస్తున్నాడు. హొంబలే ఫిలింస్ బ్యానర్ పై ఈ మూవీని విజయ్ కిరగందూర్ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన షూటింగ్ ఈ మూవీ 50 శాతం వరకు పూర్తయినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఇక నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ లో రూపొందుతున్న సైన్స్ ఫిక్షన్ 'ప్రాజెక్ట్ కె'లో నటిస్తున్నారు. ఈ మూడు భారీ ప్రాజెక్ట్ లు సెట్స్ పై వుండగానే ప్రభాస్ క్రేజీ డైరెక్టర్ మారుతితో ఓ భారీ థ్రిల్లర్ ఎంటర్ టైనర్ కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. స్టార్ ప్రొడ్యూసర్ డీవీవీ దానయ్య ఈ మూవీని నిర్మించాలనుకున్నారు. త్వరలోనే ప్రకటన అనుకున్నారు. కానీ రీసెంట్ గా మారుతి 'పక్కా కమర్షియల్'తో ఫ్లాప్ ని సొంతం చేసుకోవడంతో ఆయన మనసు మార్చుకున్నారని ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకున్నారని వార్తలు వినిపించాయి. ఏం జరిగిందో ఏమో తెలియదు తాజాగా అదే నిజమని తేలిసింది. దానయ్య స్థానంలో ఈ ప్రాజెక్ట్ ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టి.జి. విశ్వప్రసాద్ నిర్మించబోతున్నారు. గురువారం ఆగస్టు 25న ఈ మూవీ లాంఛనంగా పూజా కార్యక్రమాలు జరుపుకోబోతోంది. ఇప్పటికే ఏర్పాట్లు కూడా పూర్తయ్యాయి. అన్నపూర్ణలో కానీ రామానాయుడు స్టూడియోస్ లో కానీ పూజా కార్యక్రమాలు నిర్వహించబోతున్నట్టుగా తెలిసింది. ప్రభాస్ - మారుతిల తొలి కలయికలో తెరపైకి రానున్న ఈ ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ నవంబర్ నుంచి ప్రారంభం కానుందని దర్శకుడు మారుతి ఓ మీడియాకు క్లారిటీ ఇచ్చారు.సూపర్ నేచురల్ థ్రిల్లర్ గా తెరకెక్కనున్న ఈ మూవీకి 'రాజా డీలక్స్' అనే టైటిల్ గత కొన్ని రోజులుగా వినిపిస్తున్న విషయం తెలిసిందే. దాదాపుగా ఇదే టైటిల్ కన్ఫర్మ్ అని తెలిసింది. అంతే కాకుండా ఈ మూవీ షూటింగ్ మొత్తం ఇండియాలోనే జరగనుందని ఎక్కడా రాజా డీలక్స్ అనే థియేటర్ సెట్ ని ఏర్పాటు చేయబోతున్నది గురువారం వెల్లడించే అవకాశం వుందని తెలిసింది.

# అప్పట్లో పూరి దగ్గర అసిస్టెంటుగా చేరాలనుకున్న సుకుమార్!




పూరి జగన్నాథ్ దర్శకత్వంలో 'లైగర్' రూపొందింది. బాక్సింగ్ వేపథ్యంలో నడిచే ఈ సినిమాకి పూరితో పాటు చార్మీ .. కరణ్ జోహార్ నిర్మాణ భాగస్వాములుగా ఉన్నారు. బాక్సర్ గా విజయ్ దేవరకొండ నటించిన ఈ సినిమాలో ఆయన తల్లి పాత్రలో రమ్యకృష్ణ .. లవర్ పాత్రలో అనన్య పాండే కనిపించనున్నారు. మైక్ టైసన్ అతిథి పాత్రలో మెరవనున్నారు. ప్రపంచవ్యాప్తంగా రేపు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఈ సినిమా ప్రమోషన్స్ మరింత ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలో ఈ సినిమాను గురించి పూరిని సుకుమార్ ఇంటర్వ్యూ చేయడం విశేషం.ముందుగా సుకుమార్ .. పూరితో ట్లాడుతూ "సార్ .. మీకు గుర్తుందో లేదో .. 'బద్రి' సినిమా తరువాత నేను మీ దగ్గరకి వచ్చాను. అప్పట్లో ఆ సినిమా సూపర్ .. డూపర్ హిట్. సినిమాల్లోకి రావాలనుకుంటున్న నాకు ఆ సినిమా భలేగా నచ్చేసింది.దాంతో మా దగ్గర బంధువుల్లో ఒకాయనకి మీరు బాగా తెలుసంటే అసిస్టెంట్ డైరెక్టర్ గా చేరాలనే ఆసక్తితో ఆయన వెంట మీ దగ్గరికి వచ్చాను. అమీర్ పేట్ లోని ఒక కాఫీ హొటల్లో మిమ్మల్ని కలిశాను. 'కథ ఏదైనా రాసుకొచ్చావా?' అంటూ నాతో మీరు మాట్లాడారు.ఇక మీ సినిమాల్లో నాకు 'ఇడియట్' అంటే చాలా ఇష్టం. అప్పటివరకూ వచ్చిన లవ్ స్టోరీస్ కి భిన్నంగా ఆ సినిమా చేశారు. ఆ సినిమాలోని చాలా సీన్స్ చాలా కొత్తగా అనిపిస్తాయి. ఆ తరహా సీన్స్ ఆ సినిమాతోనే మొదలయ్యాయి.ఎంటర్టైన్ మెంట్ విషయంలో ఎక్కడ ఏ మాత్రం గ్యాప్ లేకుండా భలే కొత్తగా తీశారే అనుకున్నాను. ఎప్పటికైనా పూరీలా ఒక సినిమా చేయాలని ఆ సినిమా చూసిన తరువాతనే నేను అనుకున్నాను. అంతగా ఆ సినిమా నన్ను ప్రభావితం చేసింది. నేను నా సినిమా చేయడానికి చాలా టెన్షన్ పడుతుంటాను .. కానీ మీలో ఆ టెన్షన్ అస్సలు కనపడదు" అంటూ సుకుమార్ నవ్వేశాడు.అందుకు పూరి స్పందిస్తూ .. "మొదటి నుంచి కూడా నేను అంతే. కథ ఏదైనా దాని విషయంలో నాకు పూర్తి క్లారిటీ ఉంటుంది. కథ విషయంలో ఎలాంటి కన్ఫ్యూజన్ ఉండదు కనుకనే నేను టెన్షన్ పడను. ఏ సినిమా అయినా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకే చేస్తాను. ఆ తరువాత సమయం నా కోసం కేటాయించుకుంటాను. ఆ సమయంలో మళ్లీ సినిమాను గురించి మాట్లాడను. ఇక సాధ్యమైనంత వరకూ నైట్ సీన్లు రాయను. ఖర్చు పరంగా నిర్మాతలను .. సమయం పరంగా ఆర్టిస్టులను ఇబ్బంది పెట్టను" అంటూ చెప్పుకొచ్చాడు.


# క్రృష్ణవింద విహారానికి డేట్ ఫిక్స్!




ప్రామిసింగ్ హీరో నాగశౌర్య నటించిన లేటెస్ట్ రొమాంటిక్ ఎంటర్ టైనర్ 'కృష్ణ వ్రింద విహారి'. ఈ మూవీరి అనిష్ ఆర్. కృష్ణ దర్శకత్వం వహించారు. ఐరా క్రియేషన్స్ బ్యానర్ శంకర ప్రసాద్ ముల్పూరి సమర్పణలో హీరో నాగశౌర్య మదర్ ఉషా ముల్పూరి ఈ మూవీని నిర్మించారు. షిర్లీ సేటియా హీరోయిన్ గా పరిచయం అవుతోంది. రోమ్ కోమ్ కామెడీగా తెరకెక్కిన ఈ మూవీ రిలీజ్ గత కొన్ని రోజులుగా వరుసగా వాయిదా పడుతూ వస్తోంది.ఈ నేపథ్యంలో బుధవారం చిత్ర బృందం ఈ మూవీ రిలీజ్ డేట్ ని ప్రకటించారు. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీగా వున్న ఈ మూవీని సెప్టెంబర్ 23న భారీ స్థాయిలో రిలీజ్ చేస్తున్నట్టుగా మేకర్స్ ప్రకటించారు.ఈ సందర్భంగా విడుదల చేసిన కొత్త పోస్టర్ ఆకట్టుకుంటోంది. హీరోయిన్ షిర్లే సేటియా బుగ్గపై హీరో నాగశౌర్య ఎఫెక్షన్ తో హత్తుకుని ముద్దు పెడుతున్న స్టిల్ రొమాంటిక్ గా వుంది. అంతే కాకుండా ఈ స్టిల్ లో హీరో హీరోయిన్ లిద్దరూ ట్రెడిషనల్ డ్రెస్సుల్లో కనిపిస్తూ ఎట్రాక్ట్ చేస్తున్నారు.అంతే కాకుండా ఇద్దరు ఒకరి చేతుల్లో చేయి వేసి పెళ్లి బట్టల్లో ముద్దు లొలుకుతూ కనిపిస్తున్న తీరు కూడా చూడ ముచ్చటగా వుంది. ఈ స్టిల్ బట్టి సినిమాలో వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ఏ రేంజ్ లో వర్కవుట్ అయిందో తెలిసిపోతోంది. ఫస్ట్ లుక్ నుంచి ఆసక్తిని రేకెత్తిస్తున్న ఈ మూవీ భారీ సినిమాల కారణంగా గత రెండు నెలలుగా వరుసగా వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా ఎట్టకేలకు మేకర్స్ ఈ మూవీని సెప్టెంబర్ 23న భారీ స్థాయిలో థియేటర్లలోకి తీసుకొస్తున్నారు .సినిమా రిలీజ్ కు సరిగ్గా నెల రోజుల సమయం వుండటంతో మేకర్స్ ఫ్రెష్ గా ప్రమోషన్స్ ని బుధవారం నుంచి స్టార్ట్ చేశారు. రీసెంట్ గా విడుదల చేసిన టీజర్ ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతూ ఆకట్టుకుంది. మంచి ఆదరణని సొంతం చేసుకుంది. హీరో నాగశౌర్య ఈ మూవీలో సంప్రదాయ బద్ధమైన బ్రాహ్మణ యువకుడిగా నటించాడు. రాధికా శరత్ కుమార్ కీలక పాత్రలో కనిపించనున్న ఈ మూవీకి మహతి స్వర సాగర్ సంగీతం అందించారు. సాయి రామ్ సినిమాటోగ్రఫీ తమ్మిరాజు ఎడిటింగ్ ఆర్ట్ రామ్ కుమార్. హిందీ శాటిలైట్ హక్కుల్ని బి4యు తో పాటు మరో సంస్థ సొంతం చేసుకుంది. గత కొంత కాలంగా వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న హీరో నాగశౌర్య ఈ రోమ్ కోమ్ తో సూపర్ హిట్ ని సొంతం చేసుకోవాలనే పట్టుదలతో వున్నాడు. నాగశౌర్య అంచనాల్ని ఈ మూవీ ఎంత వరకు నిజం చేస్తుందో తెలియాలంటే సెప్టెంబర్ 23 వరకు వేచి చూడాల్సిందే.

# ఓటిటి పార్ట్నర్ ని లాక్ చేసుకున్న "గాడ్ ఫాథర్"..?

మన టాలీవుడ్ లెజెండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న లేటెస్ట్ సాలిడ్ చిత్రాల్లో దర్శకుడు మోహన్ రాజా తో చేస్తున్న అవైటెడ్ చిత్రం "గాడ్ ఫాథర్" కూడా ఒకటి. మరి రీసెంట్ గా వచ్చినటువంటి టీజర్ తో సినిమాపై ఓ రేంజ్ లో అంచనాలు నెలకొనగా దీనితో ఈ చిత్రం రిలీజ్ కోసం అభిమానులు చాలా ఎగ్జైటింగ్ గా ఎదురు చూస్తున్నారు. ఇక ఇదిలా ఉండగా ఈ సినిమాపై అయితే లేటెస్ట్ గా ఇంకో అప్డేట్ వినిపిస్తుంది. ఈ చిత్రానికి గట్టి ఓటిటి పోటీ పలు ప్లాట్ ఫామ్స్ మధ్య నెలకొనగా ఫైనల్ గా అయితే ఈ చిత్రాన్ని దిగ్గజ ఓటిటి సంస్థ అమెజాన్ ప్రైమ్ వీడియో వారు సొంతం చేసుకున్నారని బజ్ వినిపిస్తుంది. మరి ఇది ఒక్క తెలుగు వెర్షన్ వరకు మాత్రమేనా లేక హిందీలో కూడానా అనేది తెలియాల్సి ఉంది. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా కొణిదెల ప్రొడక్షన్స్ మరియు సూపర్ గుడ్ ఫిల్మ్స్ వారు నిర్మాణం వహించారు.




"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేడ్కర్



BUSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com